కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
గురువారం 12, అక్టోబర్ 2023 16 పేజీలు

## అభివృద్ధి ప్రధాతకు అపూర్వ స్వాగతం పలకాలి



2లో...

## బీజేపీ గెలుపు గుర్రాల అన్వేషణ

- టిక్కెట్ కోసం పార్టీలో పలువురు చేరిక
- సీనియర్, జూనియర్ నాయకుల మధ్య విభేదాలు
- పలు కార్యక్రమాలలో ఎవరి దారి వారిదే
- టిక్కెట్ ఎవరికి వస్తుందోనని వేచి చూస్తున్న ఆశావాహులు
- బిజెపి పార్టీలో గ్రూప్ విభేదాలతో తీవ్ర నష్టం జరుగుతున్న వైనం
- నాయకుల మధ్య విభేదాలతో ఆత్మస్థైర్యం కోల్పోతున్న కార్యకర్తలు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీలో గెలుపు గుర్రాల కోసం అన్వేషణలు జరుగుతుండగా టిక్కెట్ ఎవరికి వస్తుందోనని ఆశావాహులు ఎదురుచూస్తున్నారు. కాగా ఎన్నికల కమీషన్ సోమవారం అసెంబ్లీ 2023 ఎన్నికల నోటిపికేషన్ జారీ చేయడంతో రాజకీయ పార్టీలలో అలజడి మొదలైంది.

జగిత్యాల జిల్లాలో మూడు జగిత్యాల, ధర్మపురి, కొరుట్ల అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికి బిజెపి మూడు నియోజకవర్గాలలో అభ్యర్థులను నియమించలేదు. కాని బిఆర్ఎస్ మాత్రం గత 20 రోజుల క్రితమే మూడు నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించినది.

2 లో..

## డిసెంబర్ 27న సింగరేణి ఎన్నికలు

- తుది తీర్పు ఇచ్చిన రాష్ట్ర హైకోర్టు
- శాసన సభ ఎన్నికల తరువాత నిర్వహించాలని నిర్ణయం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ సంస్థలో డిసెంబర్ 27వ తేదీన ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర హైకోర్టు తుది తీర్పును ఇచ్చింది.

2 లో..

## బీఆర్ఎస్ మేనిఫెస్టోతో రెండు సార్లు ప్రజల మైండ్ బ్లాంక్ అయ్యింది



2లో...

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి



2వ పేజీలో...

## సజావుగా ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు సహకరించాలి

- జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్
- అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సిపితో కలిసి వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన ఎన్నికల అధికారి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు వివిధ రాజకీయ పార్టీలు తమవంతు సహకారం అందించాలని జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ కోరారు.



2వ పేజీలో...

## బిజెపి గెలుపు గుర్రాల కోసం అన్వేషణ

మొదటి పేజి తురువాయి..

జగిత్యాల నియోజకవర్గ అభ్యర్థిగా వైద్యులు సంజయ్ కుమార్, ధర్మపరి నియోజకవర్గ అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్, కొరుట్ల నియోజకవర్గ అభ్యర్థిగా ప్రస్తుత ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు తనయుడు వైద్యులు కల్వకుంట్ల సంజయ్ అభ్యర్థిలుగా సిఎం కేసిఆర్ ప్రకటించాడు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా జగిత్యాల నియోజకవర్గ అభ్యర్థిగా తాటిపర్తి జీవన్ రెడ్డి, ధర్మపురి నియోజకవర్గ అభ్యర్థిగా వడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లకు ప్రకటించనున్నారు. కాగా కోరుట్ల అభ్యర్థిగా జువ్వాడి నర్సింగరావు లేదా మరొకరిని నియమిస్తారా అని కొంత సందిగ్ధత పరిస్థితి నెలకొన్నది. కాగా ఎన్నికల నోటిపికేషన్ రాగానే బిజెపి గెలుపు గుర్రాలకై అన్వేషణ ప్రారంభించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో జగిత్యాల నియోజకవర్గంలో పోటి చేయడానికి ఎక్కువ మంది ఆశావాహులు ఉన్నారు. పాత సీనియర్ నాయకులు ముదుగంటి రవిందర్ రెడ్డితో పాటు నూతనంగా కొత్త వారు బిజెపి పార్టీలో టికెట్ కోసమే పార్టీలో జాయిన్ అయినారు.పార్టీ బలోపేతానికి నిజామాబాద్ ఎంపి దర్మపురి అరవింద్ పార్టీలో ఎవరైన జాయిన్ కావచ్చు కానీ టికెట్ విషయమై నేను ఎలాంటి హామీ ఇవ్వనని తేల్చి చెప్పినారు.కాగా వైద్యులు ఎడమల శైలేందర్ రెడ్డి, మాజి మున్సిపల్ చైర్మన్ బోగ శ్రావణి ప్రవీణ్, రైతు నాయకులు పన్నాల తిరుపతి రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పడాల తిరుపతి లను బిజెపి పార్టీలో ఎంపి అరవింద్ ఆద్వర్యంలో జాయిన్ అయినారు.కానీ వీరు జగిత్యాల నియోజకవర్గంలో వర్షాలు అధికంగా పడి పంట నష్టం జరిగినపుడు నియోజకవర్గంలో అనేక గ్రామాలు పర్యటించి రైతులకు దైర్యం చెపుతూ, దాన్యం కొనుగోలు విషయంలో రైస్‌మిల్లర్లు రైతులను మోసం చేస్తుండగా రోడ్లపై ధర్నాలు రాస్తారోకోలు చేసి రైతులకు అండగా నిలిచారు.ఈ నేపథ్యంలో బిజెపి అధిష్టానం టికెట్ ఎవరికి ఇవ్వాలో తర్జన భర్జనలో ఉన్నది.కాగా ఈ 5 గురి ఆశావాహులలో ఎవరికి టికెట్ వచ్చిన మిగత నలుగురి మద్దతు తెలిపే సూచనలు కనిపించడం లేదు.ఎందుకంటే మొదటి నుండి ఈ ఐదుగురు ఐఖ్యమత్యంగా లేక పోవడం మొదటి కారణం అని చెప్పవచ్చు.కాగా ముదుగంటి రవీందర్‌రెడ్డి జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జీగా ఉంటూ ఎంతో సీనియర్ లీడర్‌గా గత 2018 ఎన్నికలలో పోటీ చేసి ఓడి పోయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తన తండ్రి ముదుగంటి మల్లారెడ్డి స్వగ్రామం మల్యాల మండలం మ్యాడంపెల్లి కావడంతో 1972 నుండి 1976 వరకు మల్యాల మండల సమితి అధ్యక్షులుగా పనిచేసినారు.అనంతరం ఆర్ఎస్ఎస్‌లో 10 సంవత్సరాలు కార్యనిర్వహక అధ్యక్షులుగా ఉంటూ చివరి వరకు క్రియాశీలంగా పనిచేసినాడు.బిజెపి అదిష్టానం ఎవరికి అవకాశం ఇస్తుందో తెలియదు.కానీ విశ్వహిందూ పరిషత్,ఆర్ఎస్ఎస్‌ల సర్వేల ఆధారంగా టికెట్‌లు కేటాయించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పలువురు తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీలో ఉన్న సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామానికి చెందిన వైద్యులు ఎడమల శైలేందర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీకీ రాజీనామా చేసి బిజెపిలో చేరిన విషయం తెలిసిందే.కాగా శైలేందర్ రెడ్డి కుటుంబ నేపథ్యం తన తాత వెంకట్ రెడ్డి గతంలో చేసిన సేవలు,పలు కార్యక్రమాలు ఉమ్మడి రాష్ట్రంలో ఎంతో పేరుగాంచినవి.శైలేంధర్‌రెడ్డి తండ్రి ఎడమల ప్రభాకర్‌రెడ్డి వైద్యులు రేచపల్లి చుట్టూ ప్రక్కల గ్రామాలతో పాటు జగిత్యాల ప్రాంతంలో రోగులకు ఉచితంగా తన వైద్య సేవలు అందించి,పలువురు ఆధారాభిమానాలు పొందారు.ఇట్టి విషయాలు తెలుసుకున్న హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్,ఎంపి అరవింద్ శైలేందర్ రెడ్డి ఇంటికి వెళ్లి పార్టీలో జాయిన్ కావాలని ముందు ముందు మంచి భవిష్యత్ ఉంటుందని తెలుపడంతో హైద్రాబాద్ కేంద్ర మంత్రి అమిత్‌షా సమక్షంలో బిజెపి పార్టీలో చేరిన విషయం తెలిసిందే.కాగా శైలేంధర్‌రెడ్డి జగిత్యాల నియోజకవర్గంలో పలు గ్రామాలు తిరుగుతూ రైతు సమస్యలతో పాటు రోడ్లు,తదితరాలతో ఇబ్బందులు పడుతున్న గ్రామాలలో ఆర్థికసాయం చేస్తూ గ్రామాలలో అవసరం ఉన్న సమస్యలు పరిష్కారం చేస్తూ ప్రజలకు చేదోడు వాదోడుగా సహాయ సహకారాలు అందిస్తున్నాడు కానీ జగిత్యాల నియోజకవర్గంలో టికెట్ ఎవరికీ వచ్చిన అందరు కలిసి టికెట్ పొందిన వ్యక్తికి సపోర్ట్ ఇచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నట్లు సమాచారం. వీరి మద్య సమన్వయ లోపంతో కార్యకర్తలు ఎవరికి సపోర్టు చేయాలో తెలియక సతమతం అవుతున్నారు. దీంతో బూత్ స్థాయి కార్యకర్తలు కూడ సందిగ్దంలో ఉన్నట్లు తెలిసింది.

**కోరుట్ల నియోజకవర్గంలో ..** కోరుట్ల నియోజకవర్గంలో బిజెపి పట్టు ఎక్కవగానే ఉన్నదని చెప్పవచ్చు కానీ ఆ నియోజకవర్గంలో టికెట్‌కై ఆశావాహలు ఎక్కువగానే ఉన్నారు.మొదటి నుండి డాక్టర్ జెన్ వెంకట్, సాంబారి ప్రభాకర్ పార్టీలో సీనియర్ నాయకులుగా ఉంటూ టికెట్ ఆశిస్తున్నారు.కాగా కొన్ని నెలల క్రితం సురభి భూంరావు తనయుడు సురభి నవీన్ అట్టాహాసంగా కోరుట్లలో బిజెపి పార్టీలో జాయిన్ అయి నియోజక వర్గంలో ప్రచారం నిర్వహిస్తున్నాడు.అలాగే ఆకుల లింగారెడ్డి, వైద్యులు చిట్నేని రఘు బిజెపిలో చేరి ఆశావాహుల జాబితాలో ఉండి టికెట్ ఆశిస్తున్నారు.కాగా కోరుట్ల నియోజకవర్గంలో బిజెపికి ఎక్కువ పట్టు ఉండగా అవకాశాలు ఎక్కువగానే ఉన్నారు. దీంతో కోరుట్ల నియోజకవర్గం నుండి నిజామాబాద్ ఎంపి దర్మపురి అరవింద్ పోటీ చేయడానికి ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం,దీంతో బిజెపి కార్యకర్తలలో ఉత్సహం మొదలుకాగా నాయకులలో సందిగ్థత మొదలైనట్లు సమాచారం.

**ధర్మపురి నియోజకర్గం...** ధర్మపురి నియోజకవర్గంలో బిజెపికి మంచి స్థానం ఉన్నప్పటికీ నాయకత్వం లోపంతో కార్యకర్తలు, ఓటర్లు ఏమి చేయాలో తెలియడం లేదు. కాగా ఈ నియోజకవర్గంలో గతంలో కన్నం అంజయ్య పోటి చేసి ఓడిపోగా ఈసారి తను బిజెపిపై కొంత గుర్రుగా ఉన్నట్లు సమాచారం.అలాగే టికెట్‌కై ఆశావాహులు గడ్డం వివేక్, కాశిపేట లింగయ్య,ఎస్ కుమార్,ఒరుగంటి చంద్రశేఖర్‌లు టికెట్ ఆశిస్తున్నట్లు సమాచారం.ఏది ఏమైన బిజెపిలో నాయకుల మద్య సమన్వయ లోపంతో కొంత మేరకు పార్టీ వెనుకంజలో పడిందని,అదిష్టానం నిర్ణయాలు ఆలస్యం కావడం ఒక కారణం అని పలువురు తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.జగిత్యాల జిల్లాలో మూడు నియోజకవర్గాలలో టికెట్ ఎవరికివచ్చిన కలిసి పనిచేసే అవకాశాలు చాల తక్కువగా ఉన్నందున అదిష్టానం ప్రత్యేక చొరవ తీసుకోని నాయకుల మద్య సమన్వయ లోపాన్ని పూడ్చి ఐక్యం చేయాల్సిన బాధ్యత అధిష్టానంపై ఎంతగానో ఉన్నది.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి

మొదటి పేజి తురువాయి..

**- శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలి**

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** రాబోయే శాసన సభ ఎన్నికల సందర్భంగా ఎలాంటి వర్గ బేధాలు లేకుండా అల్లర్లు జరగకుండా ప్రజలంతా సహకరించాలని జిల్లా ఎస్పి భాస్కర్ తెలిపారు. బుధవారం ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక (క్రిటికల్) గ్రామాలను అక్కడి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ బూత్‌ల దగ్గర ప్రహరీ గోడ మొదలగునవి ముందస్తు అవసరాలు అక్కడ ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి భాస్కర్ మాట్లాడుతూ రాబోయే శాసన సభ ఎన్నికల సందర్భంగా ఇప్పటి నుండే సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సాధించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో మొత్తం 927 పోలింగ్ కే ంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో నార్మల్ పోలింగ్ 248 గుర్తించినట్లు తెలిపారు. ఇందులో నార్మల్ పోలింగ్ కేంద్రాలు 679, క్రిటికల్ పోలింగ్ 248 గుర్తించడం జరిగిందన్నారు. గ్రామంలోని ప్రజలంతా ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా ఉన్నప్పుడే గ్రామము, జిల్లా అభివృద్ధి చెందుతుందని కావున ప్రజలంతా వర్గ బేధాలు లేకుండా లేకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా సహకరించాలని ఒకరికి ఒకరు కలిసి మెలసి సామరస్యంగా ఉండాలని తెలిపారు. ప్రజలంతా ఎలక్షన్ సమయంలో పోలీస్ వారికి సహకరించాలని ఎస్పి విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట డిఎస్పి వంగ రవీంధర్‌రెడ్డి, మెట్‌పల్లి సిఐ లక్ష్మి నారాయణ, ఎస్ఐలు ఎం.చిరంజీవి, ఉమాసాగర్, నవీన్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మేనిఫెస్టోతో రెండు సార్లు ప్రజల మైండ్ బ్లాంక్ అయ్యింది

మొదటి పేజి తురువాయి..

**- కేసీఆర్ ఆరోగ్యంపై మాకు అనుమానాలున్నయ్**
**- బీఆర్ఎస్ ఎంగిలి మెతుకులకు ఆశపడే నీచమైన పార్టీ ఎంఐఎం**
**- వారంటీ లేని కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలను నమ్మేదెవరు?**
**- డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణలో అభివృద్ధి సాధ్యం**
**- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్‌కుమార్**

**కరీంనగర్ ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ రెండు సార్లు ప్రకటించిన మేనిఫెస్టోతోనే ప్రజల మైండ్ బ్లాంక్ అయ్యిందని, ఈసారి ప్రజలే బీఆర్ఎస్ పార్టీ నేతల మైండ్ బ్లాంక్ అయ్యే తీర్పు ఇవ్వబోతున్నారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్‌కుమార్ అన్నారు. కరీంనగర్‌లోని ఎంపీ కార్యాలయంలో బండి సంజయ్ బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలపై విరుచుకుపడ్డారు. వారంటీలేని కాంగ్రెస్ పార్టీ ఇచ్చే గ్యారంటీలను నమ్మేదెవరని ప్రశ్నించారు. ఎంగిలి మెతుకులకు ఆశపడే నీచమైన పార్టీ ఎంఐఎం అని, చీము నెత్తురుంటే తెలంగాణ అంతటా పోటీ చేయాలని సవాల్ విసిరారు. ఎన్నికల మేనిఫెస్టో బైబిల్, ఖురాన్, భగవద్గీతతో సమానమంటూ ప్రగల్భాలు పలికిన కేసీఆర్ మేనిఫెస్టోలోని హామీలను అమలు చేయకుండా చెత్తబుట్టకే పరిమితం చేశారని మండిపడ్డారు. కేసీఆర్ సహా బీఆర్ఎస్ నేతలకు సిగ్గు శరం ఉంటే మేనిఫెస్టో హామీలెందుకు అమలు చేయలేదో, అమర వీరుల స్థూపం వద్దకు వచ్చి చర్చించేందుకు సిద్ధం కావాలంటూ సవాల్ విసిరారు. ఎన్నికల్లో మళ్లీ ఎలాగైనా గెలవాలని కుట్ర చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం తమకు తొత్తులుగా పనిచేసే వాళ్లకే పోస్టింగులిచ్చుకున్నారని చెప్పారు. అన్ని శాఖల అధికారులను బదిలీ చేసిన ప్రభుత్వం ఇంటెలిజెన్స్ అధికారులను ఎందుకు బదిలీ చేయడం లేదని ప్రశ్నించారు. ఈ విషయంపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని, వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కరీంనగర్‌తో పాటు తెలంగాణ అంతటా బీఆర్ఎస్ నేతల అవినీతి అరాచకాలు, భూకబ్జాలను భరించలేక ప్రజలు అల్లాడుతున్నారని, వారికి భరోసా ఇచ్చే పార్టీ కోసం ఎదురు చూస్తున్న తరుణంలో వారికి బీజేపీ దిక్సూచీలా కనిపిస్తుందని, ప్రజల ఆశీస్సులతో బీజేపీ అధికారంలోకి రావడం తథ్యం అని, కరీంనగర్ లోనూ గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. అసలాయ గుడికి పోయి ఎందుకు మొక్కడం లేదు, దేవుడిని నమ్మని నాస్తికుడివా, లేక తలనీలాలిస్తే నీ గ్లామర్ దెబ్బతింటదని భయమా, కేసీఆర్‌కు ఏమైందోననే ప్రజలు ఆందోళనలో ఉంటే, ఎందుకు బయటకు తీసుకురావడం లేదో చెప్పాలని, ఫాం హౌజ్‌లో తాంత్రిక పూజలు చేస్తుందెవరో ప్రజలు తెలుసన్నారు. రజాకార్ సినిమా తీస్తే మీకెందుకు భయం, రజకార్ ఏమైనా గొప్పోడా, నిజాం ఏమైనా గొప్పోడా, నిజాంకు వ్యతిరేకంగా మాట్లాడితే మీకు ఇబ్బందేమిటని, సినిమా రిలీజ్ కాకముందే భయపడుతున్నారంటే, బీఆర్ఎస్ నాయకులు రజాకార్ వారసులుగా భావిస్తున్నామని, నిజాం సమాధి ముందు మోకరిల్లిన మూర్ఖులు, రజాకార్ సినిమాలో ఏఏమైన అభ్యంతరాలుంటే కోర్టుకు వెళ్లండాని అన్నారు. నేను ఎక్కడ పోటీ చేయాలనే విషయంలో పార్టీ అధిష్టానం తీసుకునే నిర్ణయం ఫైనల్ అని, కరీంనగర్ నుండి పోటీ చేయాలనే ఆలోచన ఉందని, నా అభిప్రాయాన్ని ఇప్పటికే చెప్పాను అని, పార్టీ తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. నేను భాగ్యలక్ష్మీ అమ్మవారి ఆలయం వద్ద మీటింగ్ పెడితే పాతబస్తీలో భాగ్యలక్ష్మీ గుడి ఎక్కడిదని, హిందూ ముస్లింలకు మధ్య కొట్లాట పెడుతున్నారని బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు ఎద్దేవా చేశారని, ఆ తరువాత ఏమైందని, రేవంత్ రెడ్డి, కవితతోపాటు చివరకు అక్బరుద్దీన్ ఒవైసీ కూడా భాగ్యలక్ష్మీ అమ్మవారి ఆలయం వద్దకు వచ్చి ప్రమాణం చేయాలంటూ సవాల్ విసురుతున్నారని, ఆ ఘనత ఎవరికి దక్కుతుందో మీరు ఆలోచించుకోవాలని అన్నారు.

## అభివృద్ధి ప్రధాతకు అపూర్వ స్వాగతం పలకాలి

మొదటి పేజి తురువాయి..

**- ఈ నెల 17న సిరిసిల్లలో సిఎం భారీ బహిరంగసభ**
**- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారకరామరావు**



**సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** ఈ నెల 17న సిరిసిల్లలో ముఖ్యమంత్రి కెసిఆర్ భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, ఈ సభకు ప్రతి ఇల్లు, ప్రతి ఊరు కదిలి వచ్చేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామరావు పిలుపునిచ్చారు. బుదవారం హైదరాబాద్‌లో ప్రగతి భవన్‌లో సిఎం కెసిఆర్ సభ విజయవంతంపై సిరిసిల్ల నియోజకవర్గ పార్టీ శ్రేణులకు మంత్రి కెటిఆర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ జిల్లాకు వస్తున్న అభివృద్ధి ప్రధాత సిఎం కెసిఆర్‌కు అపూర్వ స్వాగతం పలుకాలని, బహిరంగ సభ విజయవంతం చేయాలని కోరారు. సిఎం బహిరంగ సభకు జిల్లాలోని ప్రతి ఇల్లు, ఊరు మొత్తం కదిలి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. పార్టీ నాయకులు వెంటనే జనసమీకరణపై దృష్టి సారించే పని ప్రారంబించాలని ఆదేశించారు. సబ్బండ వర్గాలను ఆదుకున్న నాయకుడు కెసిఆర్ అన్ని వర్గాలను కలిసి సభకు ఆహ్వానించాలన్నారు. మహిళ ప్రజాప్రతినిధులు ఇంటింటికి తిరుగుతూ బొట్టు పెడుతూ ఆహ్వానించాలని తెలిపారు. ఈ నెల 16న పార్టీ జిల్లా కార్యాలయం ప్రారంబోత్సవ కార్యక్రమం ఉంటుందని పార్టీ సెక్రటరీ జనరల్ కేశవరావు చేతుల మీదుగా జరుగుతుందని ఆ తరువాత ముఖ్య నాయకులతో జిల్లా స్థాయి సమావేశం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సజావుగా ఎన్నికల నిర్వహణకు
# రాజకీయ పార్టీలు సహకరించాలి

మొదటి పేజి తురువాయి..

బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ, డిసిపి వైభవ్ గైక్వాడ్‌తో కలిసి అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ విడులైన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై నేరుగా జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయం, రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చని, సి విజిల్ యాప్ ద్వారా లైవ్ వీడియోలతో ఫిర్యాదు చేయవచ్చని, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా కూడా ఫిర్యాదు 24గంటల పాటు నమోదు చేయవచ్చని తెలిపారు. 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఫిర్యాదు స్వీకరించేందుకు జిల్లాలో 24గంటలు పని చేసే కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని, సి విజిల్ యాప్‌లో నమోదైన ఫిర్యాదులను 100 నిమిషాలలో పరిష్కరించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చినందున ప్రస్తుతం ఉన్న పనులు, పథకాలు మాత్రమే కొనసాగుతాయని, కొత్త పనులు, పథకాలు ప్రారంభించడం జరగదని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. రాజకీయ పార్టీలకు, నాయకులకు సమావేశాలు నిర్వహించుకునేందుకు సింగల్ విండో సిస్టం ద్వారాఅనుమతులు అందిస్తామని, ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికి అనుమతి ఉంటుందని, సువిధా యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, రాత్రి 10గంటల నుంచి ఉదయం 6గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి వీలులేదని అన్నారు. రాజకీయ సమావేశాలు, ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థన స్థలాలు, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో నిర్వహించవద్దని ఎన్నికల అధికారి తెలిపారు. మతం, కులం, ప్రాంతంపై విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు, బెదిరింపులకు గురి చేయడం, తప్పుడు ప్రచారాలు చేసే వారిపై ప్రజాప్రతినిధ్య చట్టం 1951 సెక్షన్ 123 ఐపిసి సెక్షన్ 171 ప్రకారం అభ్యర్థులపైన 6 సంవత్సరాలు నిషేధం ఉంటుందని ఎన్నికల అధికారి తెలిపారు. అక్టోబర్ 30 వరకు నూతన ఓటరు నమోదు కొరకు దరఖాస్తు స్వీకరించడం జరుగుతుందని, ఓటరు జాబితాలో పేర్లు లేకుండా ఎవరైనా అర్హులైన ఓటర్లు ఉంటే వెంటనే దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. సిపి రెమా రాజేశ్వరీ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు సమావేశాలు, ర్యాలీల నిర్వహణ కోసం ముందస్తుగా అనుమతులు తీసుకోవాలని, 24గంటల్లోగా దరఖాస్తులను పరిశీలించి, అనుమతులు మంజూరు చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఎసిపిలు ఎడ్ల మహేష్, శ్రీనివాస రావు, సిఐ అనిల్ కుమార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం సూపరిం టెండెంట్ ప్రకాష్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, సంబంధిత అధికారు లు తదితరులున్నారు.

## డిసెంబర్ 27న సింగరేణి ఎన్నికలు

మొదటి పేజి తురువాయి..

దీంతో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల తరువాత సింగరేణి కాలరీస్ సంస్థలో ఎన్నికలు జరుగుతాయని సింగరేణిలో ఒక క్లారిటీ వచ్చింది. ఈ తీర్పుతో అటు రాజకీయ నాయకులకు, సింగరేణి యాజమాన్యం వారికి, అన్ని కార్మిక సంఘాల నాయకులు కూడా ఊపిరి పీల్చుకున్నారు. కాగా నవంబర్ 30వ తేదీ లోపు కార్మికుల జాబితాను సిద్ధం చేయాలని కూడా యాజమాన్యాన్ని హైకోర్టు ఆదేశించింది. రాష్ట్ర శాసన సభ ఎన్నికలు నవంబర్ 30వ తేదీన జరుగుతాయి. ఎన్నికల ఫలితాలు కూడా డిసెంబర్ 3వ తేదీన వెలువడనున్నాయి. ఇక డిసెంబర్ 27వ తేదీన సింగరేణి సంస్థలో ఎన్నికల నిర్వహణ కోసం ఎవ్వరికీ అభ్యంతరం ఉండకపోవచ్చని అన్ని కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు భావిస్తున్నారు.

# అక్రమాలకు అడ్డుకట్టగా పోలీస్ చెక్‌పోస్టులు

**50వేలు దాటితే పోలీసుల స్వాధీనం..**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



ఎంకిపెళ్లి సుబ్బి చావుకు వచ్చినట్లు.. అసెంబ్లీ సాధారణ ఎన్నికలకు మరో 50రోజులు గడువు ఉండగానే, కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని ఎసిపి పరిధిలో ఇప్పటికే నాలుగు పోలీస్ చెక్‌పోస్టులను పోలీసులు ఏర్పాటు చేయడంతో, జమ్మికుంట మండలం తనుగుల, గుంపుల, ఒదెల వద్ద, ఇల్లందకుంట మండలం సిరిసేడు వద్ద, హుజురాబాద్, కమలాపూర్ ప్రాంతాలలో చెక్ పోస్టుల ఏర్పాటుతో అవసరాల నిమిత్తం అర్జెంట్ పనుల మీద వచ్చి పోయే కార్లు, జీపులు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు, అనుమానం వస్తే ఆర్టీసీ బస్సులను సైతం పోలీసులు నిశితంగా పరిశీలించి పంపుతున్నారు. జయశంకర్ భూపాలపల్లి నుండి మొగుళ్లపల్లి మీదుగా, ఇల్లందకుంట మండలంలో ప్రవేశించే సిరిసేడు వద్ద పటిష్టమైన పోలీస్ చెక్‌పోస్టు ఏర్పాటు చేసారు. ఇటు తనుగుల వద్ద జమ్మికుంట సిఐ బర్పాటి రమేష్ ఆధ్వర్యంలో ఎస్ఎస్ టీం చెక్ పోస్టును ఏర్పాటు చేసారు. హన్మకొండ జిల్లా కమలాపూర్ నుండి హుజురాబాద్‌కు వచ్చే మార్గంలో పోలీస్ చెక్‌పోస్టులను ఏర్పాటు చేసారు. వచ్చి, పోయే వాహనాలను హుజురాబాద్, కమలాపూర్, ఇల్లందకుంట, జమ్మికుంట, వీణవంక మండలాలకు చెందిన పోలీసులు గట్టిగా తనిఖీలు చేస్తున్నారు. దీనితో ఎన్నికల సందర్భంగా డబ్బు, మద్యం, విలువైన బహుమతులు ఒక చోటు నుండి మరో చోటుకు తరలించడానికి పోలీసులు ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులు అక్రమాలకు పాల్పడివారికి అడుకట్టగా నిలుస్తున్నాయి. ఈ సందర్భంగా హుజురాబాద్ ఎసిపి జీవన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలు వారి అవసరాల నిమిత్తం బ్యాంకుల నుండి ఇతత్ర గానీ, 50వేల రూపాయల లోపు నగదును నిబంధనల మేరకు తీసుకుపోవచ్చునని, అంతకుమించి సొమ్ము ఎక్కువ మొత్తంలో సొమ్ము తీసుకువస్తే పోలీసు అధికారులు స్వాధీనం చేసుకుని ఎన్నికల అధికారులకు డిపాజిట్ చేస్తారని, పట్టుబడిన సొమ్ముకు ఆధారాలు తీసుకువస్తే అంత సొమ్ము ఎక్కడి నుండి తీసుకువస్తున్నారు. బ్యాంకు, ప్రైవేట్ ఫైనాన్స్, ఏ విధంగానైన చట్టపరమైన ఆధారాలు చూపిస్తేనే నగదు సొమ్ము గానీ, పెద్దమొత్తంలో బంగారం, వెండి ఆధారాలు లేకుండా ఒక చోటు నుండి మరోక చోటుకు తీసుకువెళ్లారాదని పోలీస్ అధికారులు వెల్లడిస్తున్నారు. అంతర్ జిల్లా ప్రవేశాలు ఉన్న చోట్ల పటిష్టంగా చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడంతో పట్టణాలలో, గ్రామాలలో ఎన్నికల నిబంధనలు అమలోకి వచ్చాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఏదిఏమైనప్పటికి అవసరాల నిమిత్తం ఒక చోట నుండి మరో చోటుకు ప్రయాణిస్తే చట్టపరమైన ఆధారాలతో సొమ్ము తీసుకెళ్లాలే తప్ప ఎలాంటి రసీదులు లేకుండా, ఆధారాలు లేకుండా వేరేచోట్లకు చేరేవేసే సొమ్ము ఎన్నికల నిబంధనలలోకి వస్తుందని అధికారులు వెల్లడిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున ఇల్లందకుంట పోలీస్‌స్టేషన్ పరిధిలోని సిరిసేడు గ్రామ శివారు నందు ఏర్పాటు చేసిన చెక్ పోస్టను కరీంనగర్ సీపీ సుబ్బారాయుడు మంగళవారం రాత్రి సిబ్బందితో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ప్రజలందరూ కూడా ఎన్నికల నియమావళిని పాటించాలని, ఎటువంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడవద్దని సూచించారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసీపి జీవన్‌రెడ్డి, రూరల్ సీఐ కిషోర్, ఎస్ఐ రాజ్‌కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# గోదావరిఖనిలో భర్తను చంపించిన భార్య

- రక్తం కారుతున్న సహజ మరణమని ధ్రువీకరించడాన్ని తప్పుడు పడుతున్న ప్రజలు
- తల్లి ఫిర్యాదుతో కేసు విచారించి, హత్యగా నిర్ధారించడం పట్ల సిఐకి అభినందనలు
- హత్యకు సహకరించిన సెంట్రింగ్ కార్మికుడు
- మృతునికి ముగ్గురు పిల్లలు
- గోదావరిఖనిలో సంచలనం

గోదావరిఖని, ప్రభాతవార్త.





గోదావరిఖని మార్కండేయకాలనీలో ఒక బిల్డర్, రియల్ ఎస్టేట్ వ్యాపారి కొచ్చర్ల ప్రవీణ్ (42)ను అతని భార్య లలిత మర్డర్ చేయించిన సంఘటన పట్టణంలో సంచలనంగా మారింది. మార్కండేయకాలనీ ఏరియాలో వెంకటేశ్వర కాలనీలో ఉంటున్న ప్రవీణ్ రియల్ ఎస్టేట్ వ్యాపారిగా, బిల్డర్‌గా కొనసాగుతున్నాడు. భార్య తన వద్ద పని చేస్తున్న సెంట్రింగ్ కార్మికుడు మచ్చ సురేష్‌తో పరిచయం ఏర్పడి భర్త హత్యకు పతకం వేసింది. 10వ తేదీ సోమవారం రాత్రి ఇంటికి పిలించింది. ఆలస్యంగా వచ్చిన భర్త నిద్రపోయాక కాళ్లు పట్టి లలిత ఆపగా, దిండుతో ముఖంపై బలంగా అదిమి పెట్టి శ్వాస ఆడకుండా ఉంచి ప్రవీణ్ సురేష్, అతని మిత్రుడు పతకం ప్రకారం హత్య చేశారు. హత్య అనంతరం సురేష్, అతని మిత్రుడు అక్కడి నుంచి వెళ్లిపోయాడు. భార్య ఏమీ తెలియని అమాయకురాలిలా రాత్రి బాగా తాగి వచ్చాడని, తెల్లవారే సరికి చనిపోయినట్లు కథ అల్లింది. చుట్టూ పక్కల వారు అందరికీ కూడా నమ్మబలికింది. మంగళవారం నాడు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా, ముఖం మీద గాయాలు, కాళ్లకు గాయాలు ఉన్న ప్రవీణ్ గుండె నొప్పితో మృతి చెందాడని డాక్టర్లు నిర్ధారించారు. పోలీసులు కూడా ఎవరూ ఫిర్యాదు చేయకపోవడంతో డాక్టర్లు నాచురల్ డెత్‌గా ప్రకటించడంతో మృతదేహాన్ని అప్పగించారు. ప్రవీణ్ సోదరుడు, బావ ఇద్దరు బుధవారం తెల్లవారే సరికి గోదావరిఖని పట్టణానికి చేరుకున్నారు. ముఖం మీద, కాళ్లకు ఉన్న గాయాలు, రక్తాలను చూసి ఏమైనా గొడవ అయ్యిందా అని లలితను సామరస్యంగా అడుడగా, తమకేమీ గొడవలు లేవని నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడంతో ప్రవీణ్ బావ ఆర్మీలో పని చేస్తున్న అతను ఫ్రీజర్‌లో ఉన్న మృతదేహాన్ని పరిశీలించి, ఇది తప్ప హత్యే జరిగి ఉంటుందని ఆ కుటుంబ సభ్యులు నిర్ణయించుకొని ప్రవీణ్ తల్లి కొచ్చర్ల మరియమ్మ వన్‌టౌన్ సిఐకి ఫిర్యాదు చేశారు. తన కొడుకు మరణంపై అనుమానాలు ఉన్నాయని, మృతదేహాన్ని పోస్టు మార్టం నిర్వహించి, వాస్తవాలు వెల్లడించాలని పోలీసు అధికారులను కోరారు. దీంతో సిఐ మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బుధవారం సాయంత్రం వరకు జరిగిన శవ పరీక్షలో షాట్ ఒపినియన్, సస్పెక్ట్‌గా తేలినట్లు వైద్యులు ప్రకటించినట్లు తెలిసింది. ఈ లోగా పోలీసులు ఫిర్యాదును స్వీకరించి, లలితను అదుపులోకి తీసుకొని విచారించగా, ఆ రోజు రాత్రి జరిగిన సంఘటనను తెలిసింది. మృతుడు తన భర్త ప్రవీణ్ గత కొంత కాలంగా మరొక మహిళతో అక్రమ సంబంధంఏర్పరుచుకొని తనపై అయిష్టంగా వ్యవహరిస్తూ ఎలాంటి ఆర్థిక లావాదేవీలు తెలియపరచడం లేదని, దీనికోసమే తన భర్త హత్యకు పతకం వేసినట్లు నిందితురాలు తెలిపినట్లు తెలిసింది. తన భర్త వద్ద సెంట్రింగ్ కార్మికునిగా పని చేసే మచ్చసురేష్‌తో ఉన్న పరిచయంతో తన బాధను చెప్పి తనకు సహకరించాలని, అందుకు కొంత డబ్బు కూడా ముట్ట జెప్పినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా డాక్టర్లు కూడా సహజ మరణమని ధ్రువీకరించిన మరణాన్ని తిరిగి పోస్టు మార్టం చేసి, నిందితురాలిని అదుపులోకి తీసుకొని సిఐ ప్రమోద్ ఆధ్వర్యంలో విచారణ వేగవంతం చేసినట్లు తెలిసింది. డాక్టర్లు మృతుని మొహం, కాళ్లపై రక్తం కారుతున్న సహజమరణమని డాక్టర్లు భావించడాన్ని ప్రజలు తప్పు పడుతున్నారు. ఈ సంఘటనతో వారి ముగ్గురు పిల్లలు అనాథలు మారారు.

## నేరాలు-దారుణాలు

# మంథనిలో మహిళ రేషన్‌డీలర్ దారుణ హత్య

మంథని - ప్రభాతవార్త



మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన రేషన్‌డీలర్ బందెల రాజమణి (37) మంథని పట్టణంలో దారుణ హత్యకు గురైంది. వివరాలు ఈవిధంగా ఉనా న్నయి లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన బందెల రాజమణి అనే మహిళ భర్త గత నాలుగు సంవత్సరాల క్రిందట మరణించగా ఆమె రేషన్‌డీలర్‌గా కొనసాగుతుంది. కాగా కొంతకాలంగా పైడాకుల సంతోష్ అనే వ్యక్తితో ఆమెకు పరిచయం ఏర్పడటంతో వారిరువురి మద్య అక్రమసంబధం ఏర్పడింది. కొద్ది రోజుల నుండి సంతోష్ రాజమణిని వదిలించుకోవటానికి ప్రయత్నం చేస్తు అవకాశం కోసం ఎదురుచుస్తున్నాడు. లక్ష్మీపూర్ గ్రామం నుండి సోమవారం మంథనిలోని నివాసం ఉంటున్న సంతోష్ ఇంటికి రాజమణి రాగా ఇద్దరి మద్య గొడవజరగటంతో కత్తితో రాజమణి గొంతు కోసి హతమార్చాడు. అనంతరం సంతోష్ ఇంటికి తాళం వేసి పారిపోయాడు. కాగా రాజమణి రెండు రోజుల నుండి తన ఫోన్ పనిచేయక పోవటంతో అనుమానంతో ఆమె సోదరులు సంతోష్ ఇంటికి విచ్చ చూసే సరికి ఆమె మృతదేహం కనిపించింది. పోలీసులకు సమాచారం ఇవ్వగా ఎస్సై కిరణ్ సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదుచేసి దర్యప్తు చేస్తున్నాడు. మృతురాకి ఇద్దరు కొడుకులు, కుమార్తె ఉన్నారు.

# వాటర్ ట్యాంక్ ఎక్కిన ట్రాక్టర్ యజమాని

**-పోలీస్‌ల వేధింపులు తట్టుకోలే**

**-రెండు గంటల పాటు హై డ్రామా**

**-అధికారుల జోక్యంతో కిందకు దిగిన బాధితుడు**

కోనరావుపేట,ప్రభాతవార్త



పోలీసులు వేధింపులకు పాల్పడు తున్నారని ట్రాక్టర్ యాజమాని వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన తెలిపిన సంఘట కోనరావుపేట మండల కేంద్రంలో బుధ వారం చోటు చేసుకుంది. పోలీస్‌స్టేషన్ సమీపంలో ఉన్న వాటర్ ట్యాంక్‌ను నిజమాబాద్‌కు చెందిన శోభన్ అనే ట్రాక్టర్ యాజమాని నానా హంగామా సృష్టిం చాడు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. తాను మూలవాగు నుంచి రెవెన్యూ అధికారుల అనుమతితోనే ఇసుకను రవాణా చేస్తునప్పటికి, పోలీస్‌లు తన ట్రాక్టర్‌ను అక్రమంగా తీసుకవచ్చి పోలీస్‌స్టేషన్‌లో పెట్టారని అన్నారు. గతంలో కూడా ఇసుక రవాణా చేస్తున్నావని,సీజ్ చేస్తే, తన భార్య మీద బంగారం అమ్మి రూ. లక్ష చెల్లించాలని వాపోయాడు. తిరిగి మళ్లీ ట్రాక్టర్‌ను స్టేషన్‌కు తీసుకరావడంతో గత్యంతరం లేక వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన తెలియజేస్తున్నానని అన్నారు. పోలీస్‌ల వేధింపులు తట్టుకోలేకపోతున్నాని ఆవేధన వ్యక్తం చేశాడు. దీంతో విషయం తెలుసుకున్న ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డి ట్యాంక్ వద్దకు వెళ్లి, శోభన్‌కు నచ్చజెప్పడంతో కిందకు దిగాడు. కొద్ది సేపు ఆప్రాంతంలో ఉద్రిక్తత నెలకొంది. గతంలో కూడా వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన తెలుపతాడని ముందే తెలుసుకున్న పోలీస్‌లు శోభన్‌ను అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే.

# పేకాటలో పట్టుబడిన నలుగురు వ్యక్తులపై కేసు నమోదు

**- సబ్‌ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ బండి రాజేష్**

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో బుధవారం రోజున గ్రామ స్మశానవాటిక సమీపంలో గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్న సమాచారం మేరకు పోలీస్ సిబ్బందితో వెళ్ళి ఎస్సై బి రాజేష్ రైడ్ చేయగా నలుగురు వ్యక్తులు పేకాట ఆడుతూ దొరికినట్లు వారు తెలిపారు. వారితో బాటుగా కొంత నగదు కుడా ఘటనా స్థలంలో దొరికిందని, వారి మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. పేకాట ఆడుతూ పట్టుబడిన ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, అట్టి వారిపై చట్టపర కఠిన చర్యలు తప్పవని ఎస్సై రాజేష్ అంటున్నారు.

# దరఖాస్తు చేసుకున్న 24గంటల్లోనే పర్మిషన్ ఇస్తాం

- ఆర్డీఓ రాజేశ్వర్
-ఉదయం 6నుండి రాత్రి 10వరకే ప్రచారాలు
-నిబంధనలు ఉల్లంఘిత్తే కేసులు నమోదు

కోరుట్ల, ప్రభాతవార్త




పట్టణంలోని ప్రధాన పార్టీలకు చెందిన నాయకులు ర్యాలీలు, సభలు, స్ట్రీట్ మీటింగ్స్, సమావేశాలకు నమోదు చేసుకున్న 24గంటల్లోనే పర్మిషన్ ఇస్తామని, ఒక్కసారి పర్మిషన్‌కు దరఖాస్తు చేసుకుంటే 24గంటల వరకు పనిచేస్తుందని కోరుట్ల ఆర్డీఓ రాజేశ్వర్ అన్నారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో కోరుట్ల అసెంబ్లీ-20 సెగ్మెంట్‌లో పధాన పార్టీల లీడర్లతో ఎన్నికల నిబంధనలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సునీద యాప్ ద్వారా పర్మిషన్‌లు, నామినేషన్‌లు దరఖాస్తులు చేసుకొని అట్టి ఫామ్‌లను ఆర్డీఓ కార్యాలయంలో సమర్పిస్తే ధృవీకరిస్తామన్నారు. పార్టీల లీడర్లు నిర్వహించుకునే సమావేశాలు ప్రైవేట్ స్థలాల్లో, కళ్యాణ మండపాల్లో, కళాశాల మైదానాల్లో నిర్వహించునేందుకు నిబంధనలకు లోబడి పర్మిషన్‌లు తీసుకోవాలని సూచించారు. పార్టీల నాయకులు మాస్క్‌లు, క్యాప్‌లు, కండువాలు అభ్యర్థి ఎన్నికల ఖర్చులోకి వస్తాయని, చీరలు, టీషర్ట్స్, ప్యాంట్స్ మరే ఇతర వస్తువులు ప్రజలకు పంచడం నిబంధనల ఉల్లంఘనని, నిబంధనలు ఉల్లఘిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. ఉదయం 6గంటల నుండి రాత్రి 10గంటల వరకు ప్రచారాలు నిర్వహించుకునే వీలుంటుందన్నారు. పార్టీ కార్యాలయాలు, మైక్‌లు ఏర్పాటుకై ముందుస్తు పర్మిషన్‌లు తప్పనిసరియని, డోర్ టూ డోర్ ప్రచారాలు నిర్వహించుకునేందుకు వంద మంది లోపే విధంగా నాయకులు, ప్రజలు ఉండేలా చూసుకోవాలన్నారు. హెలిప్యాడ్‌కు సంబంధించిన పర్మిషన్‌కై కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకుంటే 24గంటల్లో పర్మిషన్‌లు అందజేస్తామన్నారు. ఒకే రోజు రెండు పార్టీలకు సంబంధించిన ర్యాలీలకు అనుమతి ఉండదని, సమయానికి అనుకూలంగా ర్యాలీకు అనుమతి ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రవీంద్రరెడ్డి, మున్సిపల్ కమీషనర్ రాజేశ్వర్, తహాశీల్దార్ కిషన్, బీఎల్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల వార్త



## నేషనల్ మెరిట్ స్కాలర్‌షిప్‌లకు 39మంది మాస్ట్రో కళాశాల విద్యార్థుల ఎంపిక

కోరుట్ల, ప్రభాతవార్త







కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ నేషనల్ మెరిట్ స్కా లర్‌షిప్‌లకు స్థానిక మాస్ట్రో కళాశాలకు చెందిన 39 వ ు ం ది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ ఆకుల రాజేష్ తెలిపారు. ఈ స్కాలర్‌షిప్‌లకు ఎంపికైన విద్యార్థులకు రాబోయే 5సంవత్సరాల్లో వారి పై చదువుల నిమిత్తం ఒకొ ్కరికి రూ. 70వేల స్కాలర్‌షిప్‌లు వస్తాయన్నారు. ఎంపికైన విద్యార్థులు రశ్మిత, వైష్ణవి, మేఘన, దీప్తి నందన, అలేఖ్య, ప్రతిభ, శ్రీహర్షిని, తేజస్విని, అంజలి, సువర్చల, గాయత్రి, వీనాజ్, సునా యన, మానస, వర్షిని, నాజ్, హర్షిత, ఫాతిమ, మంజుస, నాగజ్యోతి, గాయత్రి, ప్రతిభ, శివాజీ, పవిత్ర, కీర్తి, శివాని, పవిత్ర, కీర్తి, శివాని, చరిస్మ, మనిష, పూర్ణశ్రీ, శ్రీలేఖ, ప్రియ, ప్రకృతి, నిశాంతి, రాజలక్ష్మీ, మాసన, హరిక, సమర్, నేహా, వర్షలను ప్రిన్సిపాల్, ఉపన్యాస బృందం అభినందించారు.

## ఎలిగేడులో డీటీఫ్ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఈ నెల 15,16,17 తేదీలలో మహబూబ్నగర్ జిల్లాలో డిటిఎఫ్ రాష్ట్ర వైజ్ఞానిక రజితోత్సవ మహాసభలకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని డిడిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పిడి సంతోష్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎలిగేడు మండల కేంద్రంలో రాష్ట్ర మహాసభలో పోస్టులకు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధి సామాజిక చైతాన్యానికి సంబంధించి మేధావులు సభలో ప్రసంగిస్తారని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలు వాటి పరిష్కారాలకు తీసుకోవలసిన చర్యలు విద్యా వ్యవస్థపై పాలకుల నిర్లక్ష్యంపై వక్తలు మాట్లాడి సూచనలు చేస్తారని ప్రజా సంఘాలు సామాజిక కార్యకర్తలు ఉపాధ్యాయులు అధిక హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వెంటేశ్వరరెడ్డి, ఎలిగేడు జడ్పీహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయుడు దేవేంద్రరావు, వి. హరికృష్ణ, వెంకటేశ్వర్లు, జి. గంగారెడ్డి, జి. నవీన్, కుమార్‌లు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరిక

ఎలిగేడు,ప్రభాతవార్త :



బుధవారం శివపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే నివాసంలో సుల్తానాబాద్ మండలం, నర్స య్యపల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు జూపల్లి తిరుమల రావు పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మినుపల ప్రకాష్‌రావు, సాయిరి మహేందర్, దుగ్యల సంతోష్‌రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ఎమ్మెల్యేగా విజయరమణారావు గెలిపించండి

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామపంచాయతీలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలతో ఇంటింటి ప్రచారం జరిపారు. ఈ సందర్భగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ నవంబర్ 30 న జరిగే ఎన్నికలలో విజయరమణారావు కు ఓటు వేసి పెద్దపల్లి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం జరిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వేమారెడ్డి, మేడి అశోక్, బద్రి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా నూతన కార్యదర్శిగా మహంకాళి అంజయ్య ఎన్నిక

జూలపల్లి, ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ జిల్లా నూతన కమిటీ ఎన్నిక, ఈ మేరకు బుధవారం రోజున జూలపల్లి మండలం వడుకాపూర్ గ్రామానికి చెందిన మహంకాళి అంజయ్యకు కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా నూతన కమిటీలో జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యారు. నన్ను నియమించినందుకు చాలా సంతోషంగా ఉందని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు పనిచేస్తానని అన్నారు. ఈ నియమకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్, రాష్ట్ర పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావుకు, మాజీ మంత్రి మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీదర్‌బాబు, మహంకాళి స్వామి, జూలపల్లి మండల అధ్యక్షులు బొజ్జ శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన జెడ్పిటిసి బొద్దుల

జూలపల్లి, ప్రభాతవార్త :



జూలపల్లి, ప్రభాతవార్త : మృతుని కుటుంబానికి ఆర్థిక సమాయం, ఈ మేరకు బుధవారం రోజున జూలపల్లి మండల కేంద్రంలో ఎస్సీకాలినీకి చెందిన నెరువట్ల ప్రణయ్ అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ నిరుపేద కుటుంబానికి దహన సంస్కారాలకు జూలపల్లి మండల జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్‌ను సంప్రదించగా వెంటనే స్పందించి మానవత్వంతో వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కుల పెద్ద మనుషులు నెరువట్ల హనుమయ్య, మోదుంపల్లి భూమయ్య, నెరువట్ల రాజు, గ్రామస్థులు బొద్దుల లక్ష్మణ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మద్యానికి బానిసై వ్యక్తి మృతి

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పందిళ్ళ గ్రామానికి చెందిన వెల్ది సంతోష్ మద్యానికి బానిసై బుధవారం పురుగుల మందు తాగి మృతి చెందిన సంఘటన జరిగింది. పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం పందిళ్ళ గ్రామానికి చెందిన వెల్ది సంతోష్ 41 గత కొన్ని రోజులుగా ఆర్థిక కుటుంబ సమస్యలతో మద్యానికి బానిస ఐ. గత మూడు రోజుల క్రితం తన పత్తి చేనులో పురుగుల మందు తాగాడు. పురుగుల మందు తాగిన సంతోష్‌ను మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స జరుపుతుండగా బుధవారం మృత్యువాత పడ్డాడు. మృతునికి భార్య రజితతో పాటు ఇద్దరు కూతుర్లు ఉన్నారు. ఈ విషయంపై మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

## ఖోఖో క్రీడాకారులకు సన్మానం




కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీసరస్వతీ శిశుమందిర్ పాఠశాల విద్యార్థులకు రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొనేందుకు వెళ్తున్న సందర్భంగా పాఠశాల ఆవరణలో పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేష్, కరస్పాండెంట్ నీలి శ్రీనివాస్‌లు ఘనంగా సన్మానించారు. మండల పరిధి, జిల్లా పరిధిలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ టోర్నమెంట్‌లలో కోరుట్ల జట్టు అండర్ -17 విభాగంలో ప్రథమ స్థానంలో నిలిలింది. రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌లో కోరుట్ల విద్యార్థులు విజయం సాధించాలని స్టేట్ లెవల్‌కు సెలక్ట్ అయిన గుండేటి ధనుష్, గండ్ర నరహరిలను సన్మానించారు. ఈకార్యక్రమంలో పాఠశాల సీనియర్ రిటైర్డ్ పీఈటీ గంగాధర్, పీఈటీ నవీన్, పాఠశాల ప్రబంధకారిని సభ్యులు, సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ఉరివేసుకొని వ్యక్తి మృతి

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతావర్త :



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని జాఫర్గన్‌పేట గ్రామ శివారులో భీమో జూల సిద్దు 35 వ్యక్తి బుధవారము ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకు న్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు భూపాలపల్లి జిల్లా ఏంచేపల్లి గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. సిద్దు గత కొంతకాలంగా మద్యానికి బానిస అయ్యాడు. మద్యం మత్తులో టేక్ చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సంఘటన స్థలాన్ని స్థానిక ఎస్సై శ్రీనివాస్ చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## మహిళలకు ఇచ్చే గౌరవం ఇదేనా...?ప్రశ్నిస్తే దాడులకు దిగుతారా....?

**బిజెపి మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి**

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా బాసర మండలం కిర్గుల్(కే) గ్రామంలో దళితబంధు ఎంపికలో అవకతవకలు జరిగాయని అనర్హులను ఎంపిక చేశారని ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేయబోయిన దళిత మహిళను కడుపులో తన్నిన ఆ గ్రామ సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలని బిజెపి మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో మొదటి నుండి బిఆర్ఎస్‌పార్టీకి మహిళలు అంటే గౌరవం లేదని అందుకే గతంలో ఒక్క మహిళా మంత్రి కూడా లేరని అన్నారు. అంతేకాక మంత్రులు, ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య, వనమా వెంకటేశ్వర్‌రావు, శంకర్ నాయక్, పాడి కౌశిక్‌రెడ్డి లాంటివారు మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసి అవమాన పరిచినా కెసిఆర్, కెటిఆర్, కవిత ఏనాడూ స్పందించలేదన్నారు. నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సాజిద్ డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇప్పిస్తానని మాయమాటలు చెప్పి హైదరాబాద్ తీసుకెళ్లి అత్యాచారం చేసి ఈ విషయం బయటకు చెప్పితే చంపేస్తా అని బెదిరించిన సంఘటన వెలుగులోకి వచ్చినా కెటిఆర్ ప్రాతినిథ్యం వహిస్తున్న సిరిసిల్ల నియోజకవర్గంలో ఒక సర్పంచ్ భర్త రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు ఇంట్లో ఆడుకుంటున్న ఎనిమిదేళ్ల గిరిజన బాలికపై అత్యాచారం చేస్తే రాష్ట్రంలో ఉన్న మహిళా కమీషన్ ఎందుకు స్పందించలేదని కళావతి ప్రశ్నించారు. మహిళా బిల్లు తనవల్లనే సాధ్యమైందని చెప్పుకునే కవిత వెంటనే స్పందించి బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సింధూ పటేల్, బండపెల్లి మల్లేశ్వరి, లక్ష్మి పాల్గొన్నారు.

## అవినీతి పాలనకి చరమగీతం పాడుదాం

**మేడిపల్లి సత్యం**

కొడిమ్యాల, ప్రభాతవార్త :



కమీషన్లు, కలెక్షన్లే ధ్యేయంగా ప్రజలను దోచుకున్న బిఆర్ఎస్ పార్టీని ప్రజలు వచ్చే ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని కొడిమ్యాలలోని కొండాపూర్–బొల్లం చెరువు గ్రామాలలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేడిపల్లి సత్యం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రాబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రైతులకి రూ.2 లక్షల రుణమాఫీతో పాటు పెట్టుబడి సహాయం పెట్టుబడి సహాయం 15000 సంవత్సరానికి కౌలు రైతులకు రూ.12000 పండించిన పంటకు మద్దతు ధర 500 బోనస్ చెల్లిస్తామని, అలాగే మహిళలకు 500లకే సిలిండర్, బస్సులలో ఉచిత రవాణా సదుపాయంతో పాటు మహాలక్ష్మి పథకం కింద 2500 ప్రతినెల చెల్లిస్తామని చెప్పారు. అంతేకాకుండా ఇళ్లులేని నిరుపేదలకు ఇళ్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు ఇవ్వడంతో పాటు గృహజ్యోతి క్రింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధం ఉందని, అలాగే యువ వికాస పథకం కింద 2 లక్షల ఉద్యోగాల భర్తీ 5 లక్షల వరకు స్కాలర్షిప్ వృద్దాప్య పెన్షన్ 4000 అందిస్తామని తెలిపారు. కొండాపూర్ నాయకులు కందుల రమణరెడ్డి ఆధ్వర్యంలో సుమారు 50 మంది యువకులు పార్టీలో జాయిన్ అయ్యారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు గోగురి మహిపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరి నారాయణగౌడ్, మాజీ కెడిసిసిబి అధ్యక్షులు గుడి మల్లికార్జున్‌రెడ్డి, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి కాడారి మల్లేషం, ఎంపిటిసి సభ్యులు జామల్పూరి రాజేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జీవన్‌రెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ నాగభూషణ్‌రెడ్డి, మాజీ సర్పంచ్లు పిడుగు ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి గడ్డం చంద్రమోహన్‌రెడ్డి, అబ్బిడి లక్ష్మారెడ్డి, డబ్బు లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ముత్యం శంకర్, మండల అధ్యక్షులు గాజుల అజయ్‌గౌడ్, రమణరెడ్డి, నాయకులు కందుల రమణరెడ్డి, రాఘవరెడ్డి, తిరుపతిగౌడ్, గుమ్మడిదారి వెంకన్న, దండవేణి రాజనర్సు, రాములు, లక్ష్మినర్సయ్య, మంద మల్లేశం, పిట్టల ఆంజనేయులు, నాంపెల్లి, దండవేణి హరీష్, కిరణ్, తోడేటి భూమేష్, మహేష్, గంగారాం, సతీష్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## గుల్లకోటలో కాంగ్రెస్‌పార్టీ గ్రామ యూత్ కమిటీ నియామకం

ఎండపల్లి, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోటలో ఉమ్మడి వెల్గటూర్ మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు పూదరి రమేష్ ఆధ్వర్యంలో, సీనియర్ నాయకులు బూసారపు భూమయ్య, ద్యావ మహిపాల్‌రెడ్డి, గోనె మల్లేశం, పొన్నం లక్ష్మణ్ తదితరుల సమక్షంలో గుల్లకోటలో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ, యూత్ కమిటీ నియామకం చేయడం జరిగింది. ఈ కమిటీలో గ్రామ శాఖ అధ్యక్షులుగా బిసగొని సత్యం, ఉపాధ్యక్షులుగా గోనే సంతోష్, ప్రధాన కార్యదర్శిగా గొల్లపల్లి శంకరయ్య, కార్యదర్శిగా ఎస్కె ఆఫ్రోజ్, బిసి సెల్ అధ్యక్షులుగా బిసగొని అంజి, ఎస్సి సెల్ అధ్యక్షులుగా చుంచు లింగయ్య, గ్రామరైతు విభాగం అధ్యక్షులుగా పొన్నం వెంకటేష్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్లు గోనె వెంకటేష్, పొన్నం సత్యంలు, అదే విధంగా కాంగ్రెస్‌పార్టీ గ్రామ యూత్ అధ్యక్షులుగా గోనె సురేష్, ఉపాధ్యక్షులుగా గొల్లపల్లి వంశీ, ప్రధాన కార్యదర్శిగా ఎలుక సురేష్, కార్యదర్శులుగా బిసగొని రాజు, గుండ మహేష్, యూత్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్లుగా గోనె పరమేష్, గొలపల్లి తరుణ్ నియామకం అయినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## మహిళలతో ఆత్మీయ కలయిక -పల్లెపల్లెకు బిజెపి-గడపగడపకు శోభక్క

**-మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ**

కొడిమ్యాల, ప్రభాతవార్త :



కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామంలో పల్లెపల్లెకు బిజెపి గడపగడపకు శోభక్క కార్యక్రమంలో బుధవారం చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ దళితవాడలో మహిళలతో కలిసి ఆత్మీయ కలయిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బొడిగె శోభ మాట్లాడుతూ మహిళలందరూ మద్దతు ఇచ్చి ఆశీర్వదించాలని, ఎక్కడికి వెళ్లినా సాధారణంగా ఆహ్వానిస్తున్నారని అక్కున చేర్చుకుంటున్నారని అన్నారు. గతంలో చేసిన అభివృద్ధి పనులే మళ్లీ నన్ను ప్రజలు గెలిపిస్తారని అన్నారు. ఈ సారి చొప్పదండిలో కాషాయపు జెండా, కమలం పువ్వు గుర్తును గెలిపించాలని ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన పలు కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట బిజెపి నాయకులు వడ్లకొండ బుచ్చిరాములు, పీసరి నాగరాజు, మొగిలి మల్లేషం, మానుపాటి శేఖర్, సతీష్‌రెడ్డి, బండపల్లి అంజయ్య, అబినాష్, సురుగు శ్రీనివాస్, రవి, అంకం పద్మ, నాంపల్లి రాజేశం, డబ్బు గౌతంరెడ్డి, శ్రీనివాస్‌చారి, కుంట అశోక్, కదారి రఘుపతిరెడ్డి, నజీర్, ఆనంద్, సాయి, బాపురెడ్డి, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మండల యూత్ కోఆర్డినేటర్‌గా తాటికొండ సందీప్‌రెడ్డి

చిగురుమామిడి, ప్రభాతవార్త



హుస్నాబాద్ శాసన సభ్యులు వొడితెల సతీష్‌కుమార్ ఆదేశాల మేరకు నియోజక వర్గ యూత్ విభాగం అధ్యక్షులు కామిరెడ్డి క్రాంతి చిగురుమామిడి మండల యూత్ కోర్డినేటర్‌గా రేకొండ గ్రామానికి చెందిన తాటికొండ సందీప్‌రెడ్డిని నియమిస్తున్నట్లు పత్రికా ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత యువజన విభాగం అధ్యక్ష, కార్యదర్శుల కమిటీ యధాతథంగా కొనసాగుతుందని వారు తెలిపారు. తన నియామకానికి సహకరించిన వివిధ మండలాల యువజన విభాగం అధ్యక్ష, కార్యదర్శులకు, నియోజకవర్గ నాయకులకు, చిగురుమామిడి మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపాడు. మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో సందీప్‌రెడ్డిని శాల్వాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఇందులో ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులో రూ. 25 వేల మద్యం స్వాధీనం

మల్యాల, ప్రభాత వార్త:

ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన అనంతరం పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు. ఈ మేరకు బుధవారం మల్యాల పోలీసులు మండలంలోని మద్దుట్ల గ్రామంలో జరిపిన దాడుల్లో మల్లారెడ్డి అనే బెల్ట్ షాప్ నిర్వాహకుడి వద్ద రూ. 25వేల విలువ గల మద్యం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు మల్యాల ఎస్ఐ తీగల అశోక్ తెలిపారు. దాడుల్లో ఏఎస్ఐ మల్లారెడ్డి, కానిస్టేబుళ్ళు రాజేందర్, సంతోష్ పాల్గొన్నారు.

## అనర్హులకు దళితబంధు ఎలా ఇస్తారంటూ దళితుల నిరసన గ్రామ పంచాయతీల వద్ద బైఠాయింపు

ధర్మపురి, ప్రభాతవార్త :



అర్హులైన వారికి కాకుండా అనర్హులను దళిత బంధు పథకానికి ఎలా ఎంపిక చేశారంటూ పలు గ్రామాల్లో దళితులు నిరసన వ్యక్తం చేస్తూ, గ్రామ పంచాయతీల వద్ద బైఠాయింపు చేస్తున్నారు. ధర్మపురి మండలంలోని దమ్మన్నపేట, రాజారాం, నేరెళ్ల, రామయ్యపల్లి గ్రామాల్లో ఎస్సీలు గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్దకు వెళ్లి నిరసన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన వారిలో చాలామంది బిఆర్ఎస్‌కు చెందిన నాయకులు, కార్యకర్తలు ఉన్నారని, పేదవారైనా తమను ఎంపిక చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ధనవంతులకు దళితబంధు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. రాజారాం, దమ్మన్నపేట గ్రామానికి చెందిన దళితులు ధర్మపురి తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లి, నిరసన వ్యక్తం చేస్తూ అనర్హులైన వారిని జాబితా నుండి తొలగించి, అర్హులైన వారిని ఎంపిక చేయాలని తహశీల్దార్ అధికారులకు వినతిపత్రం అందించారు.

# కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించండి

- ఆడబిడ్డలకు అండగా నిలుస్తాం
- బిడి కార్మికులందరికీ పెన్షన్ అందిస్తాం
- కళ్యాణలక్ష్మితో పాటు నవ వధువుకు తులం బంగారం

**కాంగ్రెస్ గ్యారంటీ పథకాలపై ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఇంటింటా ప్రచారం**

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ ఆడబిడ్డలకు అండగా ఉంటుందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల పట్టణంలోని 33వ వార్డులో బుధవారం సాయంత్రం స్థానిక పోచమ్మ ఆలయం నుండి పోచమ్మలో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఇంటింటా కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డితోపాటు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు కాంగ్రెస్ జెండాలు పట్టుకొని ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలపై ప్ర జలకు అవగాహన కల్పిస్తూ, కరప త్రాలు పంపిణీ చేస్తూ, ముమ్మ రంగా ప్రచారం చేపట్టారు. కాం గ్రెస్ పార్టీ గ్యారంటీలపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తూ, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌కే పట్టం కడుతామని హామీ ఇవ్వడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం రెట్టింపవుతోంది. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రచారానికి అనూహ్య స్పందన వస్తోంది. ప్రజలు స్వచ్ఛందంగా జీవన్‌రెడ్డికే ఓటు వేస్తామని చెబుతుండడం రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందనడానికి నిదర్శనం. ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్, నిజామాబాద్, వరంగల్ ,అదిలాబాద్ జిల్లాలకు చెందిన మహిళలు బిడి పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న మహిళలకు అండగా నిలుస్తామని అన్నారు. మహిళలకు బిడి పెన్షన్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడే కన్నా ముందు పిఎఫ్ ఉన్న వారికి మాత్రమే ఫించన్ ఇస్తున్నారని అన్నారు. బిడి కార్మికుల పిఎఫ్ కటాఫ్ తేది తొలగించి బిడిలు చుట్టే ప్రతి ఒక్కరికీ పెన్షన్ కల్పిస్తామన్నారు. పెరుగుతున్న నిత్యావసర ధరలను పరిగణలోకి తీసుకొని, పెన్షన్ రూ.4000 ఇవ్వాలని నిర్ణయించాలని అన్నారు. కాంగ్రెస్ గ్యారంటీ పథకాల్లో ప్రతి ఆడబిడ్డకు వివాహం అనంతరం రూ.2500 ఇవ్వడంతో పాటు సిలిండర్ 500లకే అందిస్తామని అన్నారు. ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని, ఇప్పటికే కాంగ్రెస్ పాలనలోని కర్ణాటక ప్రభుత్వం ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు. రైతులకు ధాన్యం మద్దతు ధరపై అదనంగా రూ.500 ఇస్తామని, రైతులు, కౌలు రైతులకు ఏటా రైతు భరోసా కింద ఎకరానికి రూ.15000 ఇస్తామని, వ్యవసాయ కూలీలకు ఏటా రూ.12000 ఇస్తామని, గృహజ్యోతి కింద ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని, ఇల్లులేని నిరుపేదలందరికీ అర్హత ప్రాతిపదికన ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు, ఎస్సీ, ఎస్టీలకు రూ.6 లక్షలు ఇస్తామని, ఉన్నత చదువుల కోసం విద్యార్థులకు రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ ప్రజాప్రతినిధులు సీనియర్ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పివి హుజురాబాద్ జిల్లా వెంటనే ఏర్పాటు చేయాలి

**- జేపిసి నాయకులు వర్ధినేని రవీందర్ రావు**

సైదాపూర్, ప్రభాత వార్త:



హుజురాబాద్ కేంద్రంగా పివి జిల్లా వెంటనే ఏర్పాటు చేయాలని జేపిసి నాయకులు వర్ధినేని రవీందర్ రావు డిమాండ్ చేశారు. సైదాపూర్ మండల కేంద్రంలో బుధవారం పివి హుజురాబాద్ జిల్లా సాధన జేఏసి ఆధ్వర్యంలో మానవహారంగా చేరి ఆందోళన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జేపిసి ముఖ్య నాయకులు వర్ధినేని రవీందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... హుజురాబాద్ కేంద్రంగా 13 మండలాలను కలుపుకుని పివి జిల్లాను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాకు కావాల్సిన అన్ని అర్హతలు ఉన్నాయని, హుజురాబాద్ పట్టణానికి అతి సమీపంలో ఉన్న సైదాపూర్ మండలం పివి జిల్లాగా ఏర్పడిన అనంతరం మొట్టమొదటిగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేది సైదాపూర్ మండలం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కొండ గణేష్, సైదాపూర్ మండల జేఏసి ఇంచార్జీ నమ్మిండ్ల రవీందర్, కాయిత రాములు, పొడిశెట్టి వెంకటరాజ్యం, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు రేగుల అశోక్, ప్రముఖ న్యాయవాది అందే వెంకటేశ్వర్లు, మ్యాకల రవీందర్, సుంకరి రవీందర్, కుమారస్వామి, అశోక్, జంపాల సంతోష్, రుద్రారపు రవితేజ, హుజురా బాద్ జేఏసి నాయకులు వేల్పుల రత్నం, జనార్ధన్, మోరే సతీష్, భీమోజు సదానందం, మహమ్మద్ రఫీ, సందెల వెంకన్న, 26 గ్రామాలకు చెందిన ప్రజా సంఘాల నాయకులు, ప్రజా ప్రతి నిధులు, సర్పంచులు, ఉప సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉద్యోగులు, ఎంపిటిసిలు, ప్రజా సంఘాల నాయకులు, విద్యావంతులు, కుల సంఘాల నాయకులు, సామాజిక సేవకులు, వ్యాపా రవేత్తలు, విద్యార్థి సంఘాలు, ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పలు పంటల పరిశీలిన

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని చిన్నమెట్‌పల్లి, మోహన్‌రావుపేట గ్రామాల్లో వరి అయిల్‌ఫామ్, డ్రాగన్ ఫ్రూట్ పంటలను కోరుట్ల డివిజన్ ఇంచార్జి ఎడిఎ లావణ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంచార్జి ఎడిఎ లావణ్య మాట్లాడుతూ ప్రత్యామ్నాయ అయిల్‌ఫామ్, డ్రాగన్ ఫ్రూట్ పంటలపై రైతులు దృష్టి సారించాలన్నారు. మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలపై మొగ్గు చూపాలని ప్రభుత్వం వివిధ రకాల సబ్సిడిలతో మొక్కలు ఎరువులు, పరికరాలు అందిస్తుదన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి నాగమణి, సంధ్యరాణి, రైతులు నూతిపెల్లి ముత్తయ్య, పంది రాజేంధర్, గుండవేణి రాజేంధర్, రైతులు పాల్గొన్నారు.

## బాలికలకు హక్కులు ఉన్నాయి

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

ఈనాటి బాలికలకు, విద్యార్థినిలకు చట్టపరమైన అనేక హక్కులు ఉన్నాయని మెట్‌పల్లి జూనియర్ సివిల్ జడ్జి అరున్‌కుమార్ తెలిపారు. అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని గర్ల్స్ హై స్కూల్, బాయ్స్ హై స్కూల్‌లో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై జడ్జి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ రోజురోజుకి సమాజంలో పెరుగుతున్న ఆసాంఘిక కార్యకలాపాలు, నేరాల నుండి ముక్కుపచ్చలారాని బాలికలను మనం కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బాలికలపై నేరాలకు పాల్పడేవారిని శిక్షించడానికి అనేక చట్టాలు ఉన్నాయన్నారు. బాలికలకు, మహిళలపై, యువతులపై నేరాలు జరగకుండా స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, సభ్యులు ఒజ్జల శ్రీనివాస్, తెడ్డు ఆనంద్, మగ్గిడి వెంకటనర్సయ్య, బక్కూరి రమేష్, కడారి యుగేంధర్, కోర్టు సిబ్బంది, పాఠశాల ప్రదానోపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త ః




కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ అన్నారు. బుధవారం ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల అదరణ పొందుతుందని అన్నారు. బిఆర్ఎస్‌లో మానవత విలువలు లేవని కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని అన్నారు. రేవంత్ రెడ్డి సమక్షంలో చేరిన నాయకులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు కేకే మహేందర్ రెడ్డి, మాజి అధ్యక్షుడు నాగుల సత్యనారయణ, యెల్ల లక్ష్మినారయణ, వైద్య శివ ప్రసాద్, మ్యాన ప్రసాద్, రుక్మిణి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓదెలలో ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే దాసరి సతీమణి పుష్పలత

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో బుధవారం ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సతీమణి పుష్పలత గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎస్‌పి పార్టీ, కాంగ్రెస్ పార్టీల నుండి మహిళలు అధిక సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాసరి సతీమణి పుష్పలత మాట్లాడుతూ..... సిఎం కేసీఆర్ సహకారంతో ఎమ్మెల్యే దాసరి పెద్దపల్లి నియోజకవర్గంలో పలు గ్రామాలలో ఎన్నో అభివృద్ధి పనులు చేశారని, రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు అందేలా చేశారని, కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా మూడోసారి గెలిపించాలని, అదే విధంగా పార్టీలో చేరిన ప్రతి ఒక్కరు పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, మండల పార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ సతీష్, పచ్చిమట్ల శ్రీనివాస్, మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు పోలోజు రమేష్, బోడకుంటి నరేష్, బుద్దే కుమార్, బుద్దే పోశెట్టి, చింతం కుమారస్వామి, చింతం మొగిళి, తీర్థాల కుమార్, వంగ రాయమల్లు, బొడకుంట మహేందర్, నుతి కళ్యాణి శంకర్, రాచర్ల రాజేశం, కొండ్రా లక్ష్మణ్, రేగుల సదానందం, రాచర్ల కుమార్, గడ్డం శ్యామ్, కొండ్ర ఓదెలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఓబులాపూర్ చెక్‌పోస్ట్‌ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మండలంలోని ఖానాపూర్-ఓబులాపూర్ మధ్యలో చెక్‌పోస్ట్‌ను బుధవారం జిల్లా ఎస్పి భాస్కర్ ప్రారంభించారు. ఈ మేరకు జిల్లా ఎస్పి మాట్లాడుతూ మల్లాపూర్ మండల ఎస్సై నవీన్‌కుమార్ శాంతి భద్రతతో పాటు చెక్‌పోస్ట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అలాగే ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని ఎస్సైకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినీలలో హాజరు శాతం పెరిగేందుకు సైకిళ్ళ పంపిణీ దోహదం చేస్తుంది

**- పంపిణీకి ఆర్థిక సహాయం చేసిన పూర్వ విద్యార్థులకు అభినందనలు**
**- రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్**

సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 11, ప్రభాతవార్త ః



విద్యార్థినీలలో హాజరు శాతం పెరిగేందుకు సైకిళ్ళ పంపిణీ దోహదం చేస్తుందని జిల్లా విద్యాధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు. బుదవారం సిరిసిల్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సహకారంతో 20 మంది విద్యార్థినీలకు నూతన సైకిళ్ళ పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. విద్యార్థినీలకు జిల్లా విద్యాదికారి రమేష్ కుమార్, జిల్లా పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ మామిండ్ల దశరథం, పాఠశాల ప్రదానోపాధ్యాయులు చకినాల శ్రీనివాస్‌ల ఆద్వర్యంలో పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని సౌకర్యాలు వినియోగించుకుని చక్కగా చదువుకొని ఉన్న శిఖరాలను అధిరోహించాలని కోరారు. డిపిఆర్ఓ మామిండ్ల దశరథం మాట్లాడుతూ పాఠశాలకు దూరం నుంచి వచ్చే అమ్మాయిలకు సైకిల్స్ ఎంతో చక్కగా ఉపయోగపడుతాయని తెలిపారు. సమయాన్ని సద్వినియోగం చేసుకోవడానికి ఇది చక్కని అవకాశం అన్నారు. తాను కూడ ఇదే పాఠశాల పూర్వ విద్యార్థిని అని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాలలో పూర్వ విద్యార్థుల సహకారంతో అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశామని, కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ, సైన్స్ ల్యాబ్, డిజిటల్ విద్య సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు. 20 మంది ఏడవ తరగతి బాలికలకు సైకిళ్ళను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు బైరి రవీందర్, డి వనజ, చిన్నమనేని రాజు, తూముల తిరుపతి, వడాల రవీందర్, బి శకుంతల, సుదాకర్ రెడ్డి, ఎల్ డెవిడ్సన్, ఇప్పపూల దేవేందర్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి

**-బీఆర్ఎస్ యూత్ నాయకుడు జీవన్‌గౌడ్**

కోనరావుపేట,ప్రభాతవార్త



బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావును భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ నాయకుడు ముష్కం జీవన్‌గౌడ్ కోరారు. బుధవారం కోనరావుపేట మండలం వట్టిమల్ల, గొల్లపల్లి(వట్టిమల్ల) గ్రామాల్లో బీఆర్ఎస్ యూత్ గ్రామ శాఖల అధ్యక్షులతో సమావేశం నిర్వహించి, మాట్లాడారు. కొద్ది రోజుల్లో జరిగే శాసన సభ ఎన్నికల్లో రాష్ట్రంలో ఉత్తమ ఫలితాలు సాధించి, మూడో సారి బీఆర్ఎస్ పార్టీ తిరిగి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మూడోసారి సీఎంగా కేసీఆర్‌గా గద్దెనెక్కుతారని, వేములవాడలో కూడా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకుంటేనే ఈ ప్రాంత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. గ్రామాల్లో యువతను సన్నద్ధం చేసి, ఎన్నికల్లో సైనికుల్లా పని చేసేలా సిద్ధం చేయాలని జీవన్‌గౌడ్ కోరారు. ఈ సమావేశంలో గంగసాని రమణారెడ్డి, వరాల మల్లేశం, ఉప్పుల ప్రదీప్, చంద్రకాంత్, సాయి గౌడ్, గుండ వెంకటేష్, సంపత్,శశికుమార్, వికాస్,మనోహర్, శ్రీజన్, మహేష్, మనోజ్,గోపు నవీన్, బండ దేవేందర్‌లు ఉన్నారు.

# మహిళ సాధికారతతోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యం..

**-జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం**

కోనరావుపేట,ప్రభాతవార్త





మహిళ సాధికారతతోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యం అవుతుందనీ రాజన్న సిరిసిల్ల జిల్లా సంక్షేమ అధికారి పీ.లక్ష్మిరాజం అన్నారు. బుధవారం కోనరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకోని జిల్లా మహిళ శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అవగహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో లక్ష్మీరాజం మాట్లాడుతూ బాలబాలికలకు ఐక్యరాజ్యసమితి కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరూ తెలుసుకోని, వాటి పై అవగహన పెంపొందించు కోవాలన్నారు. అందులో భాగంగా అమలు చేస్తున్నటువంటి జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధి హక్కు, భాగస్వామ్య హక్కు లను పొందలన్నారు. ఈ హక్కులకు భంగం కలిగినట్లయితే చైల్డ్ హెల్ప్ లైన్ 1098కి కాల్ చేయాలన్నారు. మహిళలు సైతం స్వయం ఉపాధి పై దృష్టి సారించి, ఆర్థికాభివృద్ధి సాధించాలని, దానికి ప్రభుత్వం అన్ని రకాలుగా చేయూత నందిస్తుందన్నారు. బాలికలు విద్యా ఎంతో ప్రముఖ్యత వహిస్తుందనీ, అలాగే ఆస్తిలో హక్కు, లైంగిక వేధింపుల నుంచి రక్షణ ఎలా పొందాలో అవగహన కల్గి ఉండాలన్నారు. అలాగే వరకట్నం దురాచరం, ఇతర సాంఘిక దురాచాలను నుండి కాపాడుకోవాలన్నారు. బాలికలు, మహిళలు ధైర్యంగా సవాళ్లను ఎదుర్కొంటునే, సమాజంలో జీవినం సాగించగలమన్నారు. ఏదైనా సమస్య వచ్చినప్పుడు షీ టీంను సంప్రదించాలన్నారు. బాలికల నాణ్యమైన విద్యను అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ విద్యాలయాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో సుచరిత,ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గంగలక్ష్మి,డీహబ్ కోఆర్డినేటర్ రోజా,డీసీపీవో స్వర్ణలత, ప్రొటెక్షన్ ఆఫీసర్ శ్రీనివాస్,ఇంచార్జీ ప్రిన్సిపాల్ భూమేష్,విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న రెస్క్యూ రిలే పోటీలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

జోనల్ స్థాయి రెస్క్యూ పోటీలు రసవత్తరంగా సాగుతున్నాయి. 2వ రోజు బుధవారం ఆరు జట్ల మధ్య రెస్క్యూ రిలే పోటీలు ఆసక్తికరంగా సాగాయి. కేరింతలు చప్పట్లతో పోటీలలో పాల్గొన్న రెస్క్యూ సభ్యులను ఉత్సాహ పరిచారు. ఉదయం నుంచి సుమారు 3గంటల పాటు ఈ పోటీలు కొనసాగగా, ఆర్జీ 2 జీఎం ఎల్‌వి.సూర్యనారాయణ, కార్పొరేట్ సేఫ్టీ జీఎం గురవయ్య, రీజియన్ సేఫ్టీ జీఎం ఎస్.సాంబయ్య, జీఎం రెస్క్యూ ఎస్.వెంకటేశ్వర్లు పోటీల తీరు తెన్నలు గమనించారు. ఈ పోటీలో ఆపదలో ఉన్న వ్యక్తిని కాపాడటం కోసం వారికి ఎదురయ్యే అవంతరాలను నిర్ణీత సమయంలో పూర్తి చేసి, ఆపదలో ఉన్న వ్యక్తిని కాపాడటం, ఈ ప్రాక్టీస్ ఉద్దేశమని, టీం సభ్యులు తక్కువ సమయంలో టాస్క్‌ను పూర్తి చేయాల్సి ఉంటుంది. దిమ్మెను 5 సార్లు పైకి ఎత్తడం, రెండు సిలిండర్స్‌తో బీమ్ బ్యాలెన్స్, 30 మీటర్ల హోస్ ద్వారా పైప్ ఫైటింగ్ చేయడం, 5 సార్లు పుల్లప్స్ చేయడం, రంపంతో కర్రను కోయడం, కిట్ ధరించి హైడ్రాలిక్ మిషన్ ద్వారా అవంతరాలను తొలగించడం, కిట్ ధరించి క్లిష్టమైన దారిలో పాకుతూ వెళ్లడం, 40 కేజీల 5 సాండ్ బ్యాగ్స్ ఎత్తి పైకి వేయడం, ఎల్‌హెచ్‌డి టైర్‌ను 5 సార్లు లేపడం, అనంతరం స్పృహలో లేని వ్యక్తిని ఎత్తుకొని వెళ్లి సురక్షిత ప్రాంతానికి తరలించడంతో ఈ టాస్క్ పూర్తవుతుంది. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా డిడిఎంఎస్ అధికారులు వ్యవహరించారు. ఈ పోటీలను ఎస్ఓటూజీఎం అబ్దుల్ సలీం, రెస్క్యూ సూపరింటెండెంట్ మాధవ రావు, రెస్క్యూ అధికారులు పర్యవేక్షించారు.




రాజన్న సిరిసిల్ల వార్త

# అమ్మ జ్ఞాపకార్థం వృద్ధులకు అన్నదానం

**- దుస్తులు అందజేసిన కూతురు**

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



మానవ సంబంధాలు అంతరించిపోతున్న తరుణంలో ఓ కూతురు తన తల్లి జ్ఞాపకార్థం వృద్ధులకు అన్నదానం నిర్వహించి, దుస్తులను అందించి, తల్లిపై ఉన్న ప్రేమను కూతురు చాటిన సంఘటన తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలోని వృద్ధాశ్రమంలో చోటు చేసుకుంది. హైదరాబాద్‌కు చెందిన కూతురు ఏదనూరి రాజ్యలక్ష్మి తన తల్లి చిలివేరు విజయ జ్ఞాపకార్థం ఈ కార్యక్రమం నిర్వహించారు. తల్లిపై ఉన్న ప్రేమను ఈ విధంగా చాటుకున్న రాజ్యలక్ష్మిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ ఇన్‌ఛార్జి మమత, చిన్న లింగపూర్ ఎంపిటిసి బైరినేని రాము, పెంటల రమేష్ తదితరులున్నారు.

# అంకుశాపూర్‌లో కాంగ్రెస్ నేతలు ముమ్మర ప్రచారం

**- కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలపై ప్రజలకు వివరణ**

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలంలోని అంకుశాపూర్ గ్రామంలో కాంగ్రెస్ నేతలు ఇంటింటా ప్రచారం నిర్వహించి, కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలు పక్కగా అమలు చేస్తోందని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్‌ను ఆదరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంకుశాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు సందవేణి అంజయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి, యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగెల రాజు, ఎడమాల ప్రతాప రెడ్డి, మోర లక్ష్మిరాజ్యం, నేరెళ్ల నర్సింగ్ గౌడ్, సుద్దాల శ్రీనివాస్ గౌడ్, తిరుపతి రెడ్డి, మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ల భరత్ గౌడ్, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు సాయి ప్రసాద్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు హారిక రెడ్డి, సంగీత, సరిత, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీ మహిళా మండల కన్వీనర్‌గా ఎడ్ల ఆరాధన

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



రాజన్న సిరిసిల్ల జిల్లా బీఎస్పీ ఈసి మీటింగ్‌లో భాగంగా తంగళ్ళపల్లి మండలం మహిళా కన్వీనర్‌గా ఎడ్ల ఆరాధనను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు స్వామి గౌడ్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆరాధనకు పార్టీ నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి మండల అధ్యక్షులు గుండు ప్రేమ్ కుమార్, అసెంబ్లీ ఇన్‌ఛార్జి చెక్కపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండంలో బిఆర్ఎస్ జెండా ఎగుర వేయడమే లక్ష్యం

- రామగుండం గెలుపును మంత్రి కెటిఆర్‌కు బహుమతిగా అందిద్దాం

- నియోజక వర్గ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండంలో బిఆర్ఎస్ జెండా ఎగుర వేయడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని నియోజక వర్గ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. గోదావరిఖని లక్ష్మి ఫంక్షన్ హాల్‌లో రామగుండం నియోజక వర్గ అసెంబ్లీ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకు వెళ్లాలని సూచించారు. ఆరమగుండం నియోజక వర్గంలో జరిగిన అభివృద్ధిని, పట్టణ పరిధి, గ్రామాల్లో రామగుండం దశాబ్ది సభలు నిర్వహించడం జరుగుతుందని, తెలంగాణ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించడం జరుగుతుందని అన్నారు. ప్రతి కార్యకర్త కార్యక్రమాల్లో భాగస్వామ్యులు కావాలని అన్నారు. ప్రతి డివిజన్‌లో ప్రజా అంకిత యాత్ర చేపడుతామని అన్నారు. రాష్ట్ర మంత్రి కెటిఆర్ మనపై పెట్టుకున్న నమ్మకాని వమ్ము చేయకుండా రామగుండం నియోజక వర్గంలో బిఆర్ఎస్ పార్టీకి భారీ మెజారిటీ అందించి మంత్రి కెటిఆర్‌కు బహుమతిగా రామగుండంను అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో మూల విజయారెడ్డి, పిటి స్వామి,



కౌశిక హరి, తోడేటి శంకర్ గౌడ్, మాదాసు రామ్మూర్తి, జాహిద్ పాషా, కార్పొరేటర్లు దాతు శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణవేణి, బాదె అంజలి దేవీ, జనగామ కవిత సరోజిని, గాదం విజయ నందు, దివాకర్, అచ్చ వేణు, బొడ్డుపల్లి శ్రీనివాస్, షేర్ల లక్ష్మిపతి, బొడ్డు రవీందర్, ధర్మాజీ కృష్ణ, తుంగపిండి సతీష్, మెరుగు పోశం, జక్కుల తిరుపతి, పిల్లి రమేష్, దొమ్మేటి వాసు, సమ్మారావు తదితరులున్నారు.

# దళితులను, బీసీలను, మైనార్టీలను మోసం చేసిన టిఆర్ఎస్ పార్టీ

- కేసీఆర్ శకం ముగిసింది - రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- కాంగ్రెస్‌తోనే ఉద్యమ ఆకాంక్షలు సాకారం

- సంక్షేమ పథకాల అమలులో వైఫల్యంపై సిఎంకు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి బహిరంగ లేఖ



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** దళితులను,బిసిలను,మైనార్టీలను మోసం చేసిన టిఆర్ఎస్ పార్టీని ప్రజలు వచ్చే ఎన్నికల్లో నమ్మవద్దని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ వెలువడేంత వరకు దళితబంధు, బిసిబంధు, మైనార్టీ బంధు,గృహలక్ష్మి అంటూ హడావిడి చేశారని అన్నారు. దశాబ్ద కాలం అనంతరం కెసిఆర్ శకం ముగియబోతుందని, బిఆర్ఎస్ కథ ముగిసిందని జోస్యం చెప్పారు. తెలుగుదేశం పాలనలో కూడా నియోజకవర్గానికి 1000 ఇళ్ల నిర్మాణం చేపట్టారని గుర్తు చేశారు. 2004 లో ముఖ్యమంత్రి వైఎస్సార్ పాలనలో ప్రజాప్రతినిధుల జోక్యం లేకుండా కేవలం అర్హత ప్రాతిపదికన నిరుపేదలకు ఇల్లు కేటాయించామని,జగిత్యాల పట్టణంలోని ఇల్లులేని నిరుపేదలకు నాలుగువేల ఇళ్లు ప్రతి లబ్దిదారుడికి 100 గజాల స్థలంలో ఇళ్ల నిర్మాణం చేపట్టినామని 2008లో స్థలాన్ని సేకరించి,4 వేల మందికి ఇల్లు కేటాయించి స్వంత స్థలం ఇచ్చి,నిరుపేదల్లో ఆత్మ విశ్వాసం కల్పించామని అన్నారు.స్థలం సేకరణ సమస్య ఉన్నచోట బహుళ అంతస్తులతో గృహ నిర్మాణం చేపట్టడం సహజమని,స్థల సేకరణకు అవకాశం ఉండగా బిఆర్ఎస్ పాలనలో బహుళ అంతస్తులు నిర్మించారన్నారు.2022-23లో ఒక్కో ఇంటికి రూ.3 లక్షల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 4 లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు బడ్జెట్లో రూ.12 వేల కోట్లు ఆమోదం పొందినా,నిర్మాణాలు చేపట్టలేదన్నారు.2023-24 బడ్జెట్‌లో మరోసారి 4 లక్షల ఇళ్ల నిర్మాణం చేపడుతామంటూ రూ.12 వేల కోట్లు కేటాయించి,ఆరు మాసాలు గడుస్తుందని కనీసం ఆరు ఇళ్లు అయినా నిర్మించారా చెప్పాలన్నారు. నియోజకవర్గానికి బలహీన వర్గాలకు 500 మందికి రూ.1 లక్ష చొప్పున ఐదేళ్ల కాలంలో సంవత్సరానికి రూ.1 కోటి ఖర్చు చేశారని,రాష్ట్రంలో బలహీన వర్గాలుక ఐదేళ్ల వెచ్చించిన బడ్జెట్ 500 కోట్లు ఏడాదికి రూ.100 మాత్రమే ఖర్చు చేశారని,మైనార్టీలకు ఐదేళ్లలో కేవలం రూ.5 కోట్లు వెచ్చించారని, ఏడాదికి రూ.20 లక్షలు కేటాయించడం సిగ్గుచేటన్నారు. దళితబంధు కింద రూ.10 లక్షలు ఇస్తున్నామని దేశంలో ఎక్కడ లేదంటూ ఊదరగొట్టారన్నారు. దళితులపై ఈర్ష్యా భావం పెంపొందిస్తున్నారని అన్నారు. దళితులకు జరుగుతున్న అన్యాయం ఎక్కడా జరుగుతలేదని, 2021-22 నియోజకవర్గానికి 100 మందికి దళిత మంధు ఇచ్చారని, నియోజకవర్గానికి 1500 మంది చొప్పున రూ.17,700 కోట్లు బడ్జెట్ ఆమోదం పొందింది.కనీసం 15 మందికైనా దళితబంధు ఇవ్వలేదని అన్నారు.దళితుల ఉసురు పోసుకుంటున్నారని అన్నారు.2023-24లో మరోసారి రూ.17,700 కోట్లు కేటాయించినా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో నిర్దేశించినట్లుగా దళితులకు జనాభా ప్రాతిపదికన నిధుల కేటాయింపులను వెచ్చించకుండా కేవలం కాగితాలకు,ప్రకటనలకే పరిమితం చేసి,సిఎం కెసిఆర్ దళితుల సొమ్ము కాజేయడం నిజమా అబద్దమా అని ప్రశ్నించారు. మైనార్టీల కోసం ఏటా రూ.20 కోట్లు ఖర్చు చేస్తుంటే కాంగ్రెస్ ఏటా రూ.2000 కోట్లు ఖర్చు చేస్తామని అన్నారు.2013-24లో తెలంగాణ ప్రాంత బడ్జెట్ రూ.60 వేల కోట్లు,నేడు రూ.4 లక్షల కోట్లు అని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు గిరి నాగభూషణం,బండ శంకర్,రాజేంధర్,కొత్త మోహన్, దుర్గయ్య, చాంద్‌పాషా, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అవ్వలు.. ప్లీజ్ ఒక్కసారి మీ బిడ్డగా ఆశీర్వదించండి

- గ్రామాలలో కలియతిరుగుతున్న కౌశిక్

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో హుజురాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీల మధ్య త్రిముఖ పోటీ ఉన్నప్పటికి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి ఇప్పటికే హుజురాబాద్ నియోజకవర్గాన్ని పట్టణాలు, గ్రామాలు, గల్లీలు ఒక దశ కలియ తిరిగాడు. ఎన్నికల తేదిలు ఖరారు కావడంతో హుజురాబాద్‌లో బిఆర్ఎస్ పార్టీ గెలుపే ధ్యేయంగా కేసీఆర్ ఈ 10 సంవత్సరాల కాలంలో చేసిన అభివృద్ధిని చూసి ఈ సంవత్సర కాలంగా మీ ఊర్లో, మీ వాకిట్లో కలియ తిరుగుతున్న ఈ బిడ్డను మీ బిడ్డగా ఆశీర వ్వదించి ప్లీజ్ ఒక్కసారి నన్ను గెలిపించండి.. అవకాశమివ్వండి అంటూ బిఆర్ఎస్ అభ్యర్థి కౌశిక్‌రెడ్డి ఓటు ఉన్న మనిషికి కోటి దండాలు పెడుతున్నారు. నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఇంకా ప్రచారాన్ని ప్రారంభించక పోగా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పేరు అధికారికంగా రాకపోవడంతో ఆ పార్టీ ప్రచారం పత్రికలకే పరిమితమైపోయింది. కౌశిక్‌రెడ్డి ఎన్నికల షెడ్యూల్ వచ్చే సమయానికి యడాది కాలంగా శంకుస్థాపనలు, ప్రారంబోత్సవాలు, నిధులు, నియమకాలు అంటూ ప్రజల నోళ్లలో నానిపోయాడు. మరో పక్క 5మండలాల పరిధిలో అన్ని గ్రామాలలో ఎన్నికల రాతలు, పూతలు కటౌట్లు అన్ని పూర్తి చేసి, ఒ నెల రోజులు దాటిన తర్వాతనే ఎన్నికల నియమావళి అమలులోకి రావడంతో హుజురాబాద్, జమ్మికుంట, కమలాపూర్, ఇల్లందకుంట, వీణవంక మండలాల పరిధిలో ఎన్నికల డివిజన్ అధికారి హుజురాబాద్ ఆర్డివో రాజు ఆధేశాలతో గత మూడు రోజులుగా రెవెన్యూ సిబ్బంది గోడలపై రాసిన రాతపూతలను తెల్లటి సున్నాలతో చెరిపివేస్తున్నారు. మరో పక్క కటౌట్లను తొలగిస్తున్నారు. నియోజకవర్గంలోని రోజు రెండు మండలాలు చొప్పున ఒక మున్సిపాలిటీని ఎంచుకుని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కౌశిక్‌రెడ్డి బుధవారం వీణవంక మండలంలో బ్రాహ్మణపల్లి, మల్లన్నపల్లి, ఘన్ముక్కుల్ల, కిష్టంపేట, హుజురాబాద్ మండలంలో పోతిరెడ్డిపేట, వెంకట్రావ్‌పల్లి,



సిర్సపల్లి గ్రామాలలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాలతో పాటు గ్రామాలలో ఉన్న మహిళలు, యువతి, యువకులను సమావేశ పరిచి 1962 నుండి ఎందరికో అవకాశాలు ఇచ్చారు. ఒక్కసారి మీ ప్రాంత బిడ్డగా నాకు అవకాశం ఇవ్వండి... మీకు సేవకునిగా పనిచేస్తాను. నా పనితీరు మీకు నచ్చకపోతే మరో మారు ఓటు అడగను అంటూ గ్రామాలలో అన్ని వర్గాల ప్రజలను కలుస్తూ, కౌశిక్‌రెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నాడు. మరో పక్క సాయంత్రం వేళల్లో హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలో బుధవారం సాయంత్రం 6గంటల నుండి రాత్రి 8.00 గంటల వరకు రోజుకు 4వార్డులు తిరుగుతూ హుజురాబాద్ మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా మారుస్తామని గల్లీ గల్లీకి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు అభ్యర్థిస్తున్నాడు. ఆయన వెంట హుజురాబాద్ ఎంపిపి ఇరుమల్లు రాణి సురేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్లు, వీణవంకలో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి, ఎంపిటిసిలు, పలు గ్రామాల సర్పంచులు, ప్రచారంలో దూసుకుపోతున్నారు. హుజురాబాద్‌లో ఓట్ల ప్రచారం జోరు అందుకున్నదని చెప్పాలి.

## రాష్ట్రస్థాయి పోటీలకు రామన్నపేట విద్యార్థి ఎంపిక



**మల్యాల, ప్రభాత వార్త:** మల్యాల మండలం రామన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి చదువుతున్న బొంగాని లిఖిత రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. రాజ గోవింద రెడ్డి, పిఈటి విద్యాసాగర్ లు తెలిపారు. ఈనెల 4న కొడిమ్యాలలో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి పాఠశాలల క్రీడా సమాఖ్య ఖోఖో అండర్ 17 వయస్సు గల విభాగంలో మంచి ప్రతిభ కనపరిచి ఈనెల 13న మహబూబ్ నగర్ జిల్లాలోని వనపర్తిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందని, విద్యార్థిని ప్రతిభ పట్ల పాఠశాల విద్యా కమిటి సభ్యులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## ఎన్నికల నియమావళికి తెలంగాణ సాంస్కృతిక సారథులు కట్టుబడి ఉండాలి

- జిల్లా పౌరసంబంధాల అధికారి మామిండ్ల దశరథం



**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :** ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుబడి ఉంటూ క్షేత్ర స్థాయిలో తెలంగాణ సాంస్కృతిక సారథులు ఓటు యొక్క ప్రాధాన్యతను తెలిపేలా మాత్రమే కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా పౌరసంబంధాల అధికారి మామిండ్ల దశరథం అన్నారు. అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల నేపథ్యంలో సమీకృత కార్యాయలయంలో బుధవారం తెలంగాణ సాంస్కృతిక సారథులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపిఆర్‌వో మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకునేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో ఓటర్ల సౌకార్యాం కేంద్ర ఎన్నికల సంఘం కల్పిస్తున్న కనీస మౌళిక సదుపాయలు,ఈవిఎంలను ఉపయెగిస్తు ఓటు హక్కు వినియోగించుకునే విధానం,ఓటు హక్కు సద్వినియోగం పై ప్రచారం కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

## పారమిత హెరిటేజ్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినులు సంప్రదాయక దుస్తులు ధరించి, సృజనాత్మక నైపుణ్యంతో వివిధ రకాల పూలతో పోటా పోటీగా బతుకమ్మలను పేర్చి అలంకరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లులకు బతుకమ్మలను పేర్చే విధానం, బతుకమ్మ పాటల పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. అనంతరం వివిధ తరగతుల విద్యార్థినులు వారి తల్లులు, ఉపాధ్యాయినులు కోలటాలతో, నృత్యాలతో, పాటలతో పలువురిని అలరించారు. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఈ.ప్రసాద్‌రావు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, పాఠశాల తల్లిదండ్రులకు ముందస్తు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, వినోదరావు, వియుఎం ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు రితేష్ మెహత, ప్రోగ్రామ్ హెడ్ గోపికృష్ణ, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బండి సంజయ్‌ను కలిసిన ఆరెపల్లి మోహన్

**- సర్వే ఆధారంగా గెలుపు గుర్రాలకే టిక్కెట్ ఇస్తామన్న బండి సంజయ్**



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** మానకొండూరు మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ మాజీ విఫ్ ఆరెపల్లి మోహన్ గురువారం బీజేపీలో చేరబోతున్నారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో సాయంత్రం 5 గంటలకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్‌కుమార్, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్, జాయినింగ్స్ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ సమక్షంలో పార్టీలో చేరనున్నారు. ఆరెపల్లి మోహన్‌తోపాటు బీఆర్ఎస్‌కు చెందని స్థానిక జెడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులతో పాటు సుమారు 100 మంది ప్రజాప్రతినిధులు బీజేపీ తీర్థం పుచ్చుకోనున్నారు. ఈ నేపథ్యంలో తన అనుచరులతో కలిసి బుధవారం కరీంనగర్ ఎంపీ కార్యాలయానికి వచ్చిన ఆరెపల్లి మోహన్ బండి సంజయ్‌ను కలిశారు. దాదాపు అరగంటపాటు సంజయ్‌తో భేటీ అయిన ఆరెపల్లి మోహన్ తనతోపాటు పెద్ద ఎత్తున పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. పార్టీలో అందరినీ కలుపుకుని పోవాలని సూచించారు. మానకొండురు సహా రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ గెలుపే లక్ష్యంగా టిక్కెట్‌ల కేటాయింపు ఉంటుందని స్పష్టం చేశారు. అందులో భాగంగా సర్వే నివేదికలను ఆధారంగా చేసుకుని అధిష్టానం టిక్కెట్లు ఇస్తుందన్నారు. మానకొండూరు నియోజకవర్గంలో పార్టీ కోసం ఏళ్ల తరబడి పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలున్నారని, వారందరిని కలుపుకొని పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.

# ఆల్‌ఇండియా ఫార్వర్డ్ పార్టీని ఆశ్రయిస్తున్న ఇతర పార్టీల ఆశావాహులు

**- రాష్ట్ర కమిటీతో చర్చించి అభ్యర్థులను నియమిస్తాం**

**- ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి**



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఉత్తర తెలంగాణ కార్యాలయం కరీంనగర్‌లో జాతీయ కౌన్సిల్ సభ్యులు రాష్ట్ర ఉపాధ్యక్షులు కరీంనగర్ శాసనసభ అభ్యర్థి అంబటి జోజిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండ సురేందర్ రెడ్డి పాల్గొన్నారు. బుధవారం జరిగిన సమావేశంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఈసారి జరుగుతున్న రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో, పోటీ చేయాలనే ఉత్సాహంతో ప్రతి పార్టీలలో ఆశావాహులు ఎక్కువ ఉన్నారని, వారి వారి పార్టీలలో అవకాశం దొరకని వారందరూ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నాయకులను సంప్రదిస్తున్నారని అన్నారు. ఒక్కొక్క నియోజకవర్గానికి ఇద్దరు, ముగ్గురు చొప్పున, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ బి ఫామ్ అడుగుతున్న వారు ఉన్నారని అన్నారు. అయితే అందులో ఎవరికి పోటీలో నిలబెట్టాలనేది రాష్ట్ర కమిటీలో చర్చించి నిర్ణయిస్తామని, అతి త్వరలో సరైన, బలమైన వ్యక్తులను పోటీలో ఉంచుతామని అన్నారు. పార్టీలో ఉన్న నాయకులు కార్యకర్తలు రాష్ట్ర కార్యవర్గం తీసుకునే నిర్ణయం ప్రకారం, దిశా నిర్దేశం చేసిన ప్రకారంగా పార్టీ అభ్యర్థులు గెలిచే విధంగా ప్రతి ఒక్కరూ తమ యొక్క కర్తవ్యంగా బాధ్యతతో పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు, కరీంనగర్ శాసనసభ పోటీ అభ్యర్థి అంబటి జోజిరెడ్డి, జిల్లా అధ్యక్షులు తేజ్ దీప్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్, పట్టణ అధ్యక్షులు సత్యరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి వసీం అహ్మద్, కురవెల్లి శంకర్, చొప్పదండి నియోజకవర్గ కన్వీనర్ పెద్దెల్లి శేఖర్, చొప్పదండి నియోజకవర్గ అభ్యర్థి ముత్యాల విజయ్‌కుమార్, నాయకులు సుద్దాల వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పటిష్టమైన ప్రణాళికతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు

**- సీపీ సుబ్బరాయుడు**





**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:** జిల్లాలో పటిష్టమైన ప్రణాళికతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా జిల్లా ఎన్నికల అధికారితో, ఇతర శాఖల సమన్వయంతో కలిసి పని చేస్తున్నామని నగర పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు తెలిపారు. తద్వారా జిల్లాలోని ప్రతి పౌరుడు స్వేచ్ఛగా తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకునే వాతావరణం కల్పిస్తామన్నారు. జిల్లా ప్రజలు, ఓటర్లు పోలీసులకు సహకరిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశించిన ఎన్నికలు నియమావళి పాటిస్తూ స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వనియోగించుకోవాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడితే ఎన్నికల నియమావళి ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## అంతర్జాతీయ బాలిక దినోత్సవంపై అవగాహన సదస్సు



**కరీంనగర్ టౌన్,ప్రభాత వార్త:** అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ గిరిజన కళాశాల(బాలికల) వసతి గృహంలో జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి కే.వెంకటేష్ వసతి గృహాన్ని సందర్శించి భారత రాజ్యాంగం బాలికలకు కల్పిస్తున్న హక్కుల గురించి, బాల్య వివాహాల నిరోధక చట్టం, బాలికలపై లైంగిక వేధింపులను ఎదుర్కోవడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇరత చట్టాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా వసతి గృహంలో అందుతున్న సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి న్యాయపరమైన సహాయాన్ని అందించడానికైనా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ తణుకు మహేష్, వసతి గృహం వార్డెన్ శైలజ పాల్గొన్నారు.

# పారమిత ఎక్స్ ప్లోరిక పాఠశాలలో బతుకమ్మ, దసరా ఉత్సవాలు

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** నగరంలోని పారమిత ఎక్స్ ప్లోరిక పాఠశాలలో బుధవారం సాయంత్రం వైబ్రెన్స్ అనే పేరుతో బతుకమ్మ దసరా ఉత్సవాలను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద్ రావు ప్రారంభించారు. బతుకమ్మ సంబరాలలో భాగంగా విద్యార్థులు, తల్లిదండ్రులు చేసిన బతుకమ్మ ఆట పాటలు, చెడుపై మంచి విజయం సాధిస్తుందని తెలియజేసే దసరా ఉత్సవాలలో భాగంగా ర్యాలీలను ఎక్స్ ప్లోరిక పాఠశాల విద్యార్థులు సంస్కృతంలో రావణ దహనం నాటక ప్రదర్శన ద్వారా దసరా వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. దీనిలో భాగంగా విద్యార్థులు చేసిన వివిధ సాంస్కృతిక నృత్యాలు అలరించాయి. ఈ ఉత్సవంలో భాగంగా స్వచ్ఛంద సంస్థలకు విరాళం ఇవ్వడం కోసం తల్లిదండ్రులు మిల్లెట్స్‌తో తయారు చేసిన వివిధ రకాల ఆహార పదార్థాలతో స్టాల్స్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఈ.ప్రసాద్‌రావు విద్యార్థులకు, తల్లిదండ్రులకు, మిత్రులందరికీ ముందస్తు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్స్ ప్రసూన, అనుకర్‌రావు, రాకేష్ ప్రాచీ, వినోదరావు, వియుఎం ప్రసాద్, హన్మంతరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శర్మిష్ట, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల పాల్గొన్నారు.




# కరీంనగర్ వార్త

## గ్రామ అభివృద్ధే దేశ అభివృద్ధి

**- కిసాన్ గ్రామీణ మేళా కన్వీనర్ పి.సుగుణాకర్‌రావు**




**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** భారతదేశంలో జనాభాలో ఇప్పటికి 70 శాతం ప్రజలు గ్రామీణ ప్రాంతంలో జీవనం కొనసాగిస్తున్నారని, వారు ఆర్థికంగా అభివృద్ధి చెందనిదే దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందదని, అందుకే ప్రభుత్వాలు గ్రామ ఆర్థిక అభివృద్ధికి పాటుపడాలని కిసాన్ గ్రామీణ మేళా కన్వీనర్ పి.సుగుణాకర్‌రావు అన్నారు. మూడవరోజు జరిగిన కిసాన్ గ్రామీణ మేళాలో అధిక సంఖ్యలో గొర్రె పెంపకందారులు, మత్స్యకారులు, మహిళా సంఘాలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మత్స్యకారులకు సైకిఇల్ మోటార్ పథకం కేంద్ర ప్రభుత్వం తనవంతు వాటా ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం సహకారం లేని కారణంగా మత్స్యకారులు లబ్ధి పొందులేకపోయారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రజల ఆర్థిక అభివృద్ధి చేయకుండా తాయిలాలతో అధికారంలోకి రావడం ఆశించుట దురదృష్టం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ రొయ్యల రైతు అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ చేపల రైతు అధ్యక్షులు మోహన్‌రాజు, ఉత్తమ రైతు జాతీయ హర్టీ కల్చర్ డైరెక్టర్ సత్య కృష్ణంరాజు, వెటర్నరీ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, వెటర్నరీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ పరుశరాములు, రిటైర్డ్ జెడిఏ జనార్దన్‌రావు, కొండపలకల ఉత్తమ రైతు భాగ్యలక్ష్మి, కేవీకే జమ్మికుంట శాస్త్రవేత్త ప్రభాకర్, ఎఫ్‌పీఓ అధ్యక్షులు శంకరయ్య, పోరుషోత్తం రెడ్డి, కమలాకర్‌రావు, వెంకట్ రెడ్డి, సుధాకర్, పురుషోత్తమరావు, బాపు రెడ్డి, నరసింహారెడ్డి, కన్నబోయిన ఓదెలు, ఆడేపు రవీందర్, లింగంపల్లి శంకర్, కటకం సునీల్‌రావు, మొలుగూరి కిషోర్, గాజుల వేణు తదితరులు పాల్గొన్నారు.

## నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో గడప గడపకు ఆరు గ్యారంటీ కార్డుల పంపిణీ

**కరీంనగర్ రూరల్ ప్రభాతవార్త:** నగరంలోని 51వ డివిజన్‌లో నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో సిక్కు వాడి, దోభివాడలలో నాయకులు ఆరు గ్యారంటీ పథకాల కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గ్యారంటీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత కార్డులో ఉన్న పథకాలు మూడు నెలలలోపు ప్రజలు పొందుతారని వివరిస్తున్నామని, ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని అన్నారు. ముఖ్యంగా మహిళలు మహాలక్ష్మి పథకం ద్వారా కుటుంబ పోషణ భారం తగ్గుతుందని సంతోషం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బాధ్యుడు దన్న సింగ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, ముక్క భాస్కర్, షబానా మహమ్మద్, నెల్లి నరేష్, మెతుకు కాంతయనఓయ, శేహెన్ష, శారద, స్వరూప, సలిమొద్దిన్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రేకుర్తి కంటి ఆసుపత్రిలో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల శ్రమదానం

**కరీంనగర్ రూరల్ ప్రభాతవార్త:** ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీవాణి ఆధ్వర్యంలో రేకుర్తి నేత్ర వైద్య శాల ఖాళీ స్థలంలో పిచ్చి మొక్కలను పీకేసి ఆవరణ పరిశుభ్ర పరిచారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సెలర్ సంకసాల మల్లేష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. యువత ఈ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా ఇన్డైరెక్ట్‌గా కంటి దవాఖనకు పైటెన్ట్స్ సేవ చేసిన వాళ్ళవుతారని తెలియజేశారు. అనంతరం కంటి ఆసుపత్రి చైర్మన్ కొండ వేణు మూర్తి మాట్లాడుతూ.. విద్యార్థులు కంటి సందర్శించాలని, నేత్ర దానం పట్ల పనిచేయాలని కోరారు. చిదురు సురేష్, వైస్ చైర్మన్ వందన సమర్పణ చేశారు.



# పార్టీ గెలుపు కోసం కృషి చేయండి

**ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కౌశిక్ రెడ్డి**

**వీణవంక, ప్రభాత వార్త:**
భారత సమితి కార్యకర్తలు రాష్ట్ర సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరించి, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థినైనా నా గెలుపు కోసం కృషి చేయాలని ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం వీణవంక మండలంలోని బ్రాహ్మణపల్లి, మల్లన్నపల్లి, ఘన్ముకుల, కిష్టంపేట గ్రామాల్లో భారత రాష్ట్ర సమితి ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. దీనికి ముఖ్య అతిధిగా హజరైన ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రంలోను ప్రవేశపెట్టిన పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న రైతు రుణమాఫీ, రైతులకు పెట్టుబడి సాయం, ఉచిత విద్యుత్, పేద మహిళలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లాంటి పథకాలను నవంబర్ లో జరుగబోయే ఎన్నికల్లో ఇంటింటికి వివరించి, ఐకమత్యంతో పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్పిటిసి



వనమాల సాధవ రెడ్డి, మాజీ విండో చైర్మన్ గంగాడి తిరుపతి రెడ్డి, జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు నాగిడి సంజీవ రెడ్డితో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఎస్పీతో నిజాయితీ పాలన

**-బిఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిషాని రామచంద్రం**

**మానకొండూర్, ప్రభాతవార్త :**



బహుజనసమాజ్ పార్టీతో నిజాయతీ పాలన సాధ్యమని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానకొండూర్ ఎమ్మెల్యే అభ్యర్థి నిషాని రామచంద్రం అన్నారు. బుధవారం మానకొండూర్ మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బహుజన బ్రతుకులు మారాలంటే రాబోయే రోజుల్లో తెలంగాణలో రాజ్యాధికారం లక్ష్యం కోసం సబ్బండ వర్గాలు బిఎస్పీకి మద్దతు తెలపాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మానకొండూర్ ఎమ్మెల్యే రెండుసార్లు గెలిచి చేసిన అభివృద్ధి ఏమీలేదని, అవినీతి అక్రమాలకు పాల్పడి కోట్లది రూపాయల ఆస్తులను కూడబెట్టుకున్నాడని ఆరోపించారు. ఇల్లంతకుంట ఆనంతారం గ్రామంలో భూకమీషన్ కోసమే భూ పంపిణీ ఆపారని అన్నారు. తిమ్మాపూర్ మండలంలో రామకృష్ణ కాలనీలో డబుల్‌బెడ్ రూమ్ నిర్మాణ పనులు ప్రజాప్రతినిధుల అసమర్థతతోనే నిలిచిపోయాన్నారు. మానకొండూర్‌లో మినీ ట్యాంక్‌బండ్ అభివృద్ధి పేరుతో ప్రభుత్వ ప్రజాప్రతినిధులు కోట్ల రూపాయల అవినీతికి పాల్పడుతున్నారని తెలిపారు. బిఆర్ఎస్ పాలనలో ఒక్కరేషన్ కార్డు కొత్తవి మంజూరు చేయని అసమర్థత ప్రభుత్వం అన్నారు. తెలంగాణలో బహుజన రాజ్య అధికారంలోకి రావాలంటే బహుజనులు ఏకతాటిపై బిఎస్పీ పార్టీకి ఓటువేసి గెలిపించాలని కోరారు. డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సీఎం అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. బిఎస్పీ పార్టీని ప్రజలు ఆదరించి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఇంచార్జ్ మంద బాలయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు ఏనుగుల లింగయ్య, జిల్లా కార్యదర్శి వెంకన్నగౌడ్, కుమ్మరి సంపత్, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు మాతంగి మల్లయ్య, మహిళ కన్వీనర్ జెరిపోతుల సుమలత, తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు గుర్రం సత్యనారాయణ, ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు మంకాళి అమర్, శంకరపట్నం మండల అధ్యక్షుడు దేవునూరి భాస్కర్, జుట్టు విజయ్, కషపాక శ్రీనివాస్, అంబాల సతీష్, అభిలాష్, కనకం రఘు,ఎదురుగట్ల సంపత్, హరీష్, మహేందర్,బివిఫ్ మండల కన్వీనర్ అరుణ్‌కుమార్, అమూల్య పాల్గొన్నారు.

# బాలికల హక్కులకు భంగం కలగరాదు

**కమలాపూర్, ప్రభాత వార్త:**
కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సర్పంచ్ అంకతి సాంబయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి వినీల్ రెడ్డి, ఆశ వర్కర్లు, విద్యార్థినీలు మానవహారం ఏర్పాటు చేశారు. బాలికలచే బాల్య వివాహాలపై అవగాహన పై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికలు రేపటి జగతికి ఆశాజ్యోతులు, ఆమాయకమైన నేటి బాలికలే రేపటి జగతిని శాసించే మగువలుగా అభివర్ణించడంలో అతిశయోక్తి లేదని, ఆర్థిక, సామాజిక పరిస్థితుల వలన బాలికలు పలు విషయాల్లో వెనుకంజ వేస్తున్నారని అన్నారు. 5 – 14 సంవత్సరాల మధ్య గల బాలికల్లో అధిక శాతం మంది ఇంటి పనులకే పరిమితమై పోతున్నారని అన్నారు. చిన్న వయసులోనే లైంగిక హింసకు, వేధింపులకు బలై పోతున్నారని అన్నారు. విద్య, వైద్య, ఆరోగ్య సంబంధిత విషయాల్లో అడుగుడుగునా బాలికల పట్ల చూపుతున్న నిర్లక్ష్యాన్ని ఎండగట్టి, బాలికల పట్ల సానుకూల దృక్పథం ప్రదర్శించడానికి ప్రతి ఏటా అక్టోబర్ 11వ తేదిన అంతర్జాతీయ బాలికల దినోత్సవం జరుగుతున్నదని అన్నారు. లింగ సమానత్వం సాధించడంతో మరింత కృషి జరగాలని అన్నారు. ఇటీవల భారత ప్రభుత్వం ఆడపిల్లల వివాహ వయోపరిమితి 18 నుంచి 21 సంవత్సరాలకు పెంచడం జరిగిందని, దీని వలన వారు వివాహాల చెర నుండి విముక్తి పొంది ఉన్నత విద్యావకాశాలు, ఉద్యోగావకాశాలు పొందడానికి



వీలు కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఆశ వర్కర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తొలిమెట్టుకి దిశా నిర్దేశ కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాల నిర్మూలనపై బుధవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం మరియు కమీషనర్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్ వారు ప్రవేశపెట్టిన పిల్లల కోసం తొలిమెట్టు కమ్యూనిటీ మూవ్‌మెంట్‌పై ఎన్ఎస్ఎస్ వాలంటరీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రాథమిక విద్యలో ఉన్నత ప్రమాణాలు మెరుగుపర్చడానికి ఇట్టి కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. దీనివల్ల ఎన్ఎస్ఎస్ వాలంటరీలు సమీప గ్రామాల్లోని ప్రాథమిక, జిల్లా పరిషత్ పాఠశాలలకు వెళ్లి ఆయా విద్యార్థులకు విద్యను బోధించడం ద్వారా వీరికి బోధన నైపుణ్యాలు పెరిగి విద్యార్థులకు ఎంతో ఉపయోగపడు తుందన్నారు. ఇందుకు ప్రతీ ఒక్క పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సహకరించ వాలని కోరారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకుని ఇట్టి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పిట్ల దాసు. ఎన్ఎస్ఎస్ పీఓ ధర్మపురి, ఐక్యూఎసీ కో-ఆర్డినేటర్ శ్రీవల్లి, అధ్యాపకులు బిక్షమయ్య, శ్రావణ్‌కుమార్, అంజనేయులు, ఆది విష్ణు, పారా లిగల్ వాలంటీర్ రాజువీర్‌తో పాటు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## హుజూరాబాద్ వార్త

# బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ గా రవీందర్

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



జమ్మికుంట పట్టణంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు (ఎంపి) ఆర్. కృష్ణయ్య ఆదేశాల మేరకు జాతీయ కార్యదర్శి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఆది మల్లేశం పటేల్ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలో నియోజకవర్గ కమిటిని ఎన్నుకున్నారు. జాతీయ బిసి సంక్షేమ సంఘం హుజురాబాద్ నియోజకవర్గ కన్వీనర్‌గా వంతాటి రవీందర్ కు నియామక పత్రం అందజేశారు. హుజురాబాద్ నియోజకవర్గం మైనార్టీ కన్వీనర్ ఎంఎ రషీద్‌కు జమ్మికుంట మండల బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులుగా కాటం తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా కోదూరి లక్ష్మణ్, సామడి కొమురయ్య, ఉపాధ్యక్షులుగా బండి చంద్రమౌళి, కార్యదర్శిగా కొండిల్ల విష్ణు, సహాయ కార్యదర్శిగా ముత్యాల శ్రీను, మండల సోషల్ మీడియా ఇంచార్జీ తడికొప్పుల రాకేష్, ప్రచార కార్యదర్శిగా అప్పల సదానందం, కార్యవర్గ సభ్యులుగా నిడికొండ శ్రీనివాస్, రాసమల్ల రాములు లకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఆది మల్లేష్ పటేల్, బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకరి యాదయ్య, జిల్లా మహిళ ఉపాధ్యక్షురాలు చుక్కల గంగాభవాని, జిల్లా యువజన సంఘం అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్, కరీంనగర్ నగర అధ్యక్షులు అనుమాన నితిన్, బిసి సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిగుర్ల శ్రీనివాస్, జమ్మికుంట మండల మహిళా అధ్యక్షురాలు ఐటికాల స్వరూప, మండల ఉపాధ్యక్షురాలు టంగుటూరి సుజాత, బిసి సంక్షేమ సంఘం హుజురాబాద్ నియోజకవర్గ మండల స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే పెన్షనర్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం..

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జమ్మికుంట బ్రాంచ్ ఆధ్వర్యంలో రైల్వే వైద్యాధికారులచే బుధవారం ఉచిత ఆరోగ్య శిబిరం జమ్మికుంట రైల్వే స్టేషన్ ఆవరణలో నిర్వహించారు. ఈ వైద్య శిబిరంకు దాదాపు వంద మంది పెన్షనర్లు వచ్చి ఆరోగ్యానికి సంబంధించిన ఈసీజీ, రక్త పరీక్ష, బిపి, షుగర్ మొదలైన పరీక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరంలో కాజీపేట నుండి డాక్టర్ శ్రీహరి బాబు, డిఎంఓ ఆరుగురు వైద్య బృందం వచ్చారు. పరీక్షల అనంతరం ఉచితంగా మందులు, వైద్య సలహాలు ఇచ్చారు. ఇలాంటి వైద్య శిబిరాలు భవిష్యత్తులో ప్రతి మూడు నెలలకోసారి నిర్వహించుటకు ప్రయత్నం చేస్తామని దాసరి రాజేశ్వర్, ప్రెసిడెంట్ ఆర్‌పిడబ్ల్యూఏ బ్రాంచ్ అధ్యక్షులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు మాణిక్యాల రావు, విద్యాసాగర్, మల్లేశం, ఎండి. ఖాదర్ ఖాన్, వెంకటస్వామి, రాజయ్య మొదలగు వారు పాల్గొన్నారు.

# నిబంధనల మేరకు ఎన్నికల ప్రచార సామగ్రి ముద్రణ చేపట్టాలి

**- జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్**



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.
అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రచార సామగ్రి ముద్రణ నిబంధనల ప్రకారం ప్రింటింగ్ ప్రెస్ యాజమానులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల కరపత్రాలు, పోస్టర్లు,ఇతర మెటీరియల్ ముద్రించినప్పుడు లేదా ప్రచూరించినప్పుడు తప్పనిసరిగా ప్రింటర్, ప్రచురణ కర్త పేర్లు, చిరునామా, సెల్ ఫోన్ నెంబర్లు ప్రింట్ లైన్ యందు స్పష్టంగా సూచించాలని, ముద్రించబడిన ప్రతులను (ప్రింటడ్ మెటీరియల్ కాపీలను) 3 అదనపు ప్రింట్‌లతోపాటు ప్రింట్ చేసిన మూడు రోజుల్లోపు ప్రచురణ కర్త నుంచి పొందిన డిక్లరేషన్‌తో సహా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయం నందు ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 సెక్షన్ 127 (ఎ) ప్రకారం పంపాలని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్‌లు ఎన్నికల కరపత్రాలు, పోస్టర్లు, మొదలైన వాటి ముద్రణ చేపట్టే ముందు నిర్దేశించిన ప్రొఫార్మాలో సెక్షన్ 127ఎ (2) ప్రకారం ప్రచురణ కర్త నుంచి డిక్లరేషన్ పొందాలని, డిక్లరేషన్‌పై ప్రచురణ కర్త సంతకం, సూచించిన ఇద్దరు వ్యక్తులచే ధ్రువీకరించబడాలని, దీనిని జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయానికి పంపే సమయంలో ప్రింటింగ్ ప్రెస్ యాజమాని ధ్రువీకరించాలని తెలిపారు. ప్రింటర్ మెటీరియల్ డిక్లరేషన్‌తోపాటు సూచించిన ప్రొఫార్మాలో ముద్రించిన డాక్యుమెంట్ కాపీల సంఖ్య, సదరు ప్రింటింగ్ పనికి వసూలు చేసిన ధరకు సంబంధించిన సమాచారాన్ని కూడా ప్రింటర్లు మూడు రోజుల్లోపు అందించాలని, ఆ ప్రతి ముదించిన మూడు రోజుల్లోపు ముద్రించిన ఎన్నికల కరపత్రాలు, పోస్టర్లు మొదలైన వాటికి సంబంధించిన సమాచారాన్ని ప్రింటర్ ఒకేసారి కాకుండా విడిగా అందించాలని, ఈ ఆదేశాలు ఉల్లంగిస్తే చట్ట ప్రకారం ప్రింటింగ్ ప్రెస్ లైసెన్స్ రద్దు చేయడంతో సహా ప్రింటింగ్ ప్రెస్ యాజమానిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు



పెద్దపల్లి, ప్రభాతవార్త.
పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణ రావు సమక్షంలో పెద్దపల్లి మండలంలోని కాపులపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు బుధవారం చేరారు. పార్టీలో చేరిన సందవేని రమేష్, మ్యాదరవేని చంద్రశేఖర్, పొలవేని అజయ్, మారం రాయలింగం, పిట్టల సంతోష్, ఎస్‌కె.అఫ్జల్, జడదాసు మొండయ్య, పెండం శంకరయ్య, పిట్టల సాగర్, పిట్టల రాజయ్య, రేగుల శ్రీకాంత్, ఏళ్లంకి లక్ష్మణ్, రెగుల మారుతి, కోతి శశి కుమార్, పిట్టల మహేందర్, పిట్టల రవి తదితరులున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నివాసంలో వారికి పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణ రావు కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎడెల్లి శంకర్, నల్లపు తిరుపతి, దేవసాని చుక్కయ్య, పిట్టల స్వామి, మేడర్వేని మల్లేష్, కేశవేని సాయి, రాజేశం, బండ శ్రీనివాస్, జెడల రాజు తదితరులున్నారు.

# దొడ్డి కొమురయ్య చిత్ర నిర్మాణంపై కరపత్రం విడుదల

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో దొడ్డి కొమురయ్య సినిమా నిర్మాణ కమిటీ పెద్దపల్లి జిల్లా చైర్మన్ ఆకుల వివేక్ పటేల్ అధ్యక్షతన మాల కుల సంఘాల నాయకుల మధ్యన దొడ్డి కొమురయ్య సినిమా నిర్మాణంపై బుధవారం కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆకుల వివేక్ పటేల్ మాట్లాడుతూ నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నేటి తరానికి తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్రజల భాగస్వామ్యంతో ఈ చిత్రాన్ని దర్శకుడు సేనాపతి నిర్మించడం, అందులో తనని భాగస్వామ్యం చేయడం సంతోషంగా ఉందని అన్నారు. దర్శకుడు సేనాపతి మాట్లాడుతూ ఈచిత్రాన్ని తీయడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు పొటాల మల్లేశం మాట్లాడుతూ ఇప్పటికైనా దొడ్డి కొమురయ్య జీవిత చరిత్రని సినిమా ద్వారా బయటి ప్రపంచానికి తెలియజేయడంతో ఎంతో సంతోషచదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు బూర్ల ధనుంజయ నేత, పద్మశాలి డెవలప్‌మెంట్ రాష్ట్ర ప్రధాన కార్దయర్శి కోమిటిపల్లి రాజేంద్ర నేత, అఖిల గాండ్ల తిలకుల జిల్లా అధ్యక్షులు సంఘం రవి కుమార్, అఖిల గాండ్ల తిలకుల యువజన సంఘం స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ లెక్కల నగేష్, మేదరి మహేంద్ర, సంఘం జిల్లా అధ్యక్షులు పందిళ్ల శంకర్, కుమ్మరి సంఘ జిల్లా యువజన నాయకులు టికె రాజేష్, గంగపుత్ర సంఘం సలహదారులు రాచకట్ల శ్రీనివాస్, విశ్వ కర్మ సంఘం నాయకులు మియాపూర్ ఆంజనేయులు, దళిత సంఘం నాయకులు న్యాతరి శంకర్, కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రె కుమారస్వామి, అఖిల గాండ్ల తిలకుల సంఘం జిల్లా యూత్ అధ్యక్షులు వెన్నంపల్లి శరత్, అఖిల గాండ్ల తిలకుల సంఘం నాయకులు జక్కం దేవేందర్ తదితరులున్నారు.

## గాయత్రిలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లిలోని గాయత్రి జూనియర్ కళాశాలలో అంతర్జాతీయయ బాలిక దినోత్స వాన్ని పురస్కరించుకొని, బుధవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ ఉమాదేవి విద్యార్థినీలకు బాల్య వివాహలపై, బాలికలపై వేధింపులు, చిన్న వయస్సులో ప్రేమకు ఆకిర్షతులవ్వడంపై జరుగుతున్న ప్రమాదాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ కమిటీ సభ్యులు, అధ్యాపక బృందం విద్యార్థినీలు పాల్గొన్నారు.

## ప్రత్యేక చెక్ పోస్టల వద్ద తనిఖీలు ముమ్మరం

మల్యాల, ప్రభాత వార్త:



అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల సంఘం నియమావళి మేరకు మల్యాల మండలంలో తనిఖీల కోసం ప్రత్యేక చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు మల్యాల తహశీల్దార్ మునిందర్, ఎస్ఐ తీగల అశోక్ తెలిపారు. బుధవారం మండలంలోని కరీంనగర్ – జగిత్యాల ప్రధాన మార్గంలో గల రాజారం ఎస్ఆర్ఎస్‌పి కెనాల్ వద్ద ప్రత్యేక తనిఖీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇక్కడ ఎస్ఎస్‌టి బృందం ఆధ్వర్యంలో తనిఖీలను చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రధాన మార్గంలో వెళ్ళే పలు వాహనాలను తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల గిర్ధావర్ తిరుపతి పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త



## డిటిఎఫ్ విద్యా మహాసభలను విజయవంతం చేయండి

చందుర్తి, ప్రభాతవార్త.



అక్టోబర్ 15, 16, 17 తేదీల్లో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జరిగే డిటిఎఫ్ 5వ రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక మహాసభల పోస్టర్‌ను ఎన్గల్ జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు సునీత రాణి, డిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వంగ తిరుపతిలు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిటిఎఫ్ విద్యా మహాసభలను విజయవంతం చేయాలని అన్నారు. అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సెలర్ గుర్రం కృష్ణా రెడ్డి, చెక్కపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లకావత్ లాక్య, యాదగిరి గౌడ్, ఉపాధ్యాయులు కృష్ణ చైతన్య, గంగ, శ్రీలత, కవిత, శ్రీనివాస్, మల్లేశం తదితరులున్నారు.

## టెక్నిషియన్స్, ఇపి ఆపరేటర్ల సమస్యలపై నిరసన

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని అన్ని మైన్స్, డిపార్ట్‌మెంట్‌లలో టెక్నిషియన్స్, మైనింగ్ సాఫ్ట్ సమస్యలపై నల్లబ్యాడ్జీలతో గురువారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులకు టెక్నిషియన్స్, మైనింగ్ స్టాఫ్, ఇపి ఆపరేటర్ల సమస్యలపై వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఎఐటియుఇ ఆర్జీ 2 ఇన్‌ఛార్జి రాజారత్నం, బ్రాంచి కార్యదర్శి జిగురు రవీందర్‌లు మాట్లాడుతూ సింగరేణి ఉత్పత్తి, ఉత్పాదకతలో అగ్రభాగాన ఉండే టెక్నిషియన్స్, మైనింగ్ స్టాఫ్, ఇపి ఆపరేటర్ల సమస్యలపై యాజమాన్యం సవతి ప్రేమను చూపిస్తుందని అన్నారు. యాజమాన్యం ఇప్పటికైనా స్పందించి టెక్నిషియన్స్‌కు, సూపర్ వైజర్స్ అండ్ మైనింగ్ స్టాఫ్, ఇపి ఆపరేటర్లకు సర్ఫేస్‌లో సూటబుల్ జాబ్ ఇవ్వాలని, దీన్ని వన్ టైం సెటిల్మెంట్ కింద కాకుండా లైఫ్ టైం కొనసాగించాలని, లేకపోతే ఎఐటియుసి చేసే పోరాటాలకు యాజమాన్యమే బాధ్యత వహించాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు అన్నారావు, శ్యాంసన్, సాంబ శివ రావు, ఎజ్జ రాజయ్య, తౌటం సాంబ శివ రావు, ఎన్.వెంకటేశ్వర్లు, బొట్ల సంపత్, సెగ్గెం శంకర్, బొంత రాజు, పూసాల సంపత్, రాజు, సాగర్, అల్లి రమేష్, కిషోర్ బాబు, కనకయ్య, మహేందర్ తదితరులున్నారు.

## ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటి కేసు నమోదు

శంకరపట్నం, ప్రభాత వార్త:
మండల పరిధీలోని అంబాల్‌పూర్ గ్రామానికి చెందిన రజిత ఫిర్యాదు మేరకు ఎల్లస్వామి పై బుధవారం ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటి కేసు నమోదు చేసినట్లు కేశవపట్నం ఎస్ఐ పాకాల లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.... గతంలో హుజురాబాద్ కు చెందిన బాధితురాలు దగ్గర అప్పు తీసుకున్న డబ్బులు తిరిగి చెల్లించకుండా ఎల్లస్వామి ఇష్టం వచ్చినట్లు దూషించినా, నానా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని బాధితురాలు ఫిర్యాదు మేరకు ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

**- టిపిసిసి అధికార ప్రతినిధి కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం**

గంగాధర ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం పనిచేసే ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని టిపిసిసి అధికార ప్రతినిధి కాంగ్రెస్ పార్టీ చొప్పదండి నియోజక వర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం అన్నారు. బిజేవైఎం గంగాధర మండల ఉపాధ్యాఉలు రొండ్ల అనిల్ రెడ్డి మండల కోశాధికారి వేములవాడ సంజీవ్ మరో 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. చొప్పదండి నియోజక వర్గంలో విజయకేతనం ఎగురవేసి చొప్పదండి గడ్డ కాంగ్రెస్ పార్టీకి అడ్డా అని బిఆర్ఎస్, బిజేపి పార్టీలకు చూపిస్తామన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీతో జరిగిన అభివృద్దిని చూసి వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తను కడుపులో పెట్టుకుని కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. చొప్పదండి నియోజక వర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా రెండుసార్లు ఓటమి ఎదుర్కొన్న నియోజకవర్గ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్నానని అన్నారు. ప్రజలు ఆశీర్వదించి ఒక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ది అంటే చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పురమల్ల మనోహర్, పడాల రాజన్న, జాగిరపు శ్రీనివాస్ రెడ్డి, వీరేశం, యగ్నేష్, కరుణాకర్, శ్రీనివాస్ రెడ్డి, మహేష్, మల్లేశం, నాగేందర్, కరీం, తదితరులు ఉన్నారు.

# గర్శకుర్తి గ్రామ మూలమలుపు వద్ద ప్రమాదకరంగా తారు రోడ్డు

గంగాధర ప్రభాతవార్త:

గంగాధర మండల పరిదిలోని గర్శకుర్తి కి వెళ్లే తారు రోడ్డుకు ఓ ప్రక్క బారీ వర్షాల కారణంగా పూర్తిగా దెబ్బతిన్నది. అతి ప్రమాదకరంగా మారింది. అదమరిచి ప్రయాణిస్తే పేను ప్రమాదమే చోటు చేసుకునే అవకాశం ఉంది నిత్యం గర్శకుర్తి నుండి కురిక్యాల, గంగాధర వైపు నిత్యం ప్రజలు రాత్రింబవళ్లు ప్రయాణిస్తుంటారు. గతనెల రోజుల క్రితం కురిసిన బారీ వర్షాలు తారు రోడ్డుకు కల్వర్టు ఉండడంతో రోడ్డు ప్రక్క మట్టి పూర్తిగా కొట్టుకుపోయి లోగా మారి ప్రమాదానికి తావిస్తుంది. ఎలాంటి సేఫ్టీ పోల్స్ లేకపోవడం వల్ల ప్రమాదం చోటు చేసుకునే అవకాశం ఉంది. అసలే మూలమలుపు ఆపైగా రోడ్డు పక్కన కల్వర్టుకు ఎలాంటి సెఫ్టీ పోల్ లేకపోవడం ప్రమాదానికి అనావాలుగా మిగిలింది. స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు సమస్యను గుర్తించకపోతే పేను ప్రమాదాలకు దారి తీస్తుందని ప్రయాణీకులు ఆవేదన చెందుతున్నారు. బారీ వర్షాలు కురిసి రెండు నెలలు కావస్తున్న సమస్యపై ఎలాంటి గుర్తింపు లేకపోవడం శోచనీయమని వెంటనే



సమస్యను గుర్తించి స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు మరమ్మతులు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## బెల్ట్ షాపు నిర్వాహకులపై కేసు నమోదు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధీలో కొత్తపల్లి గ్రామానికి చెందిన బొడిపల్లి కోటేశ్వర్, నారాయణ లు ఎలాంటి అనుమతి లేకుండా మద్యాన్ని విక్రయిస్తుండగా ఎన్నికల కోడ్ అమలులో భాగంగానే వారి దుకాణాన్ని తనిఖీ చేయగా సుమారు 35వేల మద్యం, అదే విధంగా మండలంలోని బేతిగల్ గ్రామానికి చెందిన వైద్యుల సత్యనారాయణ ఎలాంటి అనుమతి లేకుండా సుమారు 7500 విలువ మద్యాన్ని స్వాధీన పరుచుకుని పై నిర్వాహకులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఆసీఫ్ బుధవారం తెలిపారు. వీణవంక మండలంలోని వివిధ గ్రామాలలో నేర చరిత్ర కలిగిన వారిని సత్ ప్రవర్తణ కలిగి ఉండాలని మండలంలోని 30 మందిని మండల తహాశీల్దార్ తిరుమల రావు ఎదుట హాజరుపరిచినట్లు ఎస్ఐ ఆసిఫ్ బుధవారం తెలిపారు.

## ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్బంగా బుధవారం జగిత్యాల పట్టణంలోని ఆనంద నిలయంలో కార్యక్రమం ఏర్పాటు చేయనైనది. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు డ్రాయింగ్, వ్యాస రచన పోటీలు నిర్వహించటం జరిగింది. ప్రతిభ చూపిన పిల్లలకు బహుమతులు జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్ అందించారు. ఈ సందర్బంగా పిల్లలచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. బాలలపై జరుగుతున్న వేధింపులను దాడులు, బాల్య వివాహాలు జరగకుండా బాలకార్మికులుగా మారకుండా అందరు శ్రద్ధగా చదువుకొని మంచి స్థాయిలో ఉండుటకు కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సిడిపివోయం వీరలక్ష్మి, ప్రిన్సిపల్ షభాన, సూపర్వైజర్లు, జిల్లా కో ఆర్డినేటర్ వి. మధుకుమార్, మిషన్ కో ఆర్డినేటర్ అశ్విని, ఐసిపిఎస్, చైల్డ్ లైన్ సిబ్బంది, పిల్లలు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు చేసిఎన్నికల ప్రచారం ప్రారంభించిన సుంకె రవిశంకర్

కొడిమ్యాల,ప్రభాతవార్త :



కొడిమ్యాల మండలంలోని నల్లగొండ నరసింహ స్వామి దేవస్థానంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ప్రత్యేక పూజలు చేసి బుధవారం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. దీనికి ముఖ్య అతిథిగా బోయినపల్లి వినోద్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం నల్లగొండ, తిప్పాయపల్లి, శ్రీరాములపల్లి, నల్లగొండ, పూడూర్, గౌరాపూర్, నరసింహులపల్లి ,గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా సుంకె రవిశంకర్ మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధితో పాటు సంక్షేమ కార్యక్రమాలు చేశాను, మరోసారి అవకాశం ఇవ్వాలని గ్రామ ప్రజలను, మహిళలను కోరారు. తెలంగాణలో కెసిఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రి చేయాలని చొప్పదండి నియోజకవర్గం నుండి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. డప్పుచప్పులతో ఒగ్గు కళాకారులతో గ్రామాలకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కొడిమ్యాల ఎంపిపి స్వర్ణలత, జెడ్పిటిసి ప్రశాంతి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కృష్ణారావు, సింగిల్ విండో చైర్మన్ రాజనర్సింగరావు, మల్యాల మార్కెట్ చైర్మన్ నరేంధర్‌రెడ్డి, పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, పార్టీ మండల అధ్యక్షులు పులి వెంకటేష్‌గౌడ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## హరిపురంలో డెంగ్యూతో ఒకరు మృతి

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం హరిపురం గ్రామానికి చెందిన బోడ తిరుపతి రెడ్డి (50) అనే వ్యక్తి డెంగ్యూ సోకి మృతి చెందాడు. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గత నాలుగు రోజులుగా జ్వరం రావడంతో కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం పొందుతూ వ్యాధి ప్రభావం తీవ్రం అవ్వడంతో బుధవారం మృతి చెందాడు. మృతునికి భార్య, ఒక కుమారుడు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

# చొప్పదండి వార్త



## నూతన సబ్‌స్టేషన్ సందర్శించిన సిఎండి వేణుగోపాల్ రావు

గంగాధర ప్రభాతవార్త:



గంగాధర మండలంలోని ఒద్యారంలో కొత్తగా ఏర్పాటు చేసిన సబ్ స్టేషన్‌ను సిఎండి అన్నమనేని గోపాల్‌రావు విజిట్ చేశారు. సబ్ సేష్టన్ పనులు పరిశీలించారు. క్రింది స్థాయి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. విధులు సక్రమంగా నిర్వార్తించాలని అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈయన వెంట ఎఇ గంగాదర్, డిఇఇ తిరుపతి, కన్‌స్ట్రక్షన్ డిఈ టౌన్ డిఇఇ రాజాం, ఎడిఇ అంజయ్య, ఏఈ సవాయినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గోరంటాలలో బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

గంబీరావుపేట, ప్రభాతవార్త:



ఎన్నికల నోటిఫీకేషన్ విడుదల కావడంతో గంబీరావుపేట మండలం గోరంటాల గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ నెల 17న ఎన్నికల శంకారావం పూరించడానికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ బహిరంగ సభ జనసమీకరణలో భాగంగా జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ ఇంటింటా తిరిగి ఆడపడుచులకు బొట్టు పెట్టి సీఎం సమావేశానికి హాజరుకావాలని ఆహ్వానించారు. సిరిసిల్ల నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత కెటిఆర్‌కు ఓటువేసి భారిమెజార్టీలో గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొలుముల అంజమ్మ, నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్, బాల్‌రెడ్డి, ఎంపీటీసీ ఎర్రం అంజిరెడ్డి, ఉప సర్పంచ్ బాల్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు సురేందర్‌లతో పాటు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం లింగన్నపేట ఐసీడీఎస్ పరిధిలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా బుధవారం నిర్వహించారు. అంతర్జాతీయ దినోత్సవం పురస్కరించుకుని బాల్య వివాహాలకు వ్యతీరేకంగా విద్యార్థులు ర్యాలీ నిర్వహించి ప్లేకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మజ మాట్లాడుతూ ఆడపిల్లలకు రక్షణ కల్పించి, ప్రతీ ఒక్కరు బాల్య వివాహాలను అరికట్టాలని కోరారు. బాల్య వివాహాల నిరోధించాలని అంగన్‌వాడి టీచర్లు, విద్యార్థులు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల అంగన్‌వాడి టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాదంతా బిఆర్ఎస్ కుటుంబమే

- గ్రూపులు అనేది సృష్టించబడింది మాత్రమే
- కలిసికట్టుగా పని చేసి సిఎం కెసిఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలన్నదే మా అందరి లక్ష్యం
- రాబోయే రోజుల్లో మనోహర్ రెడ్డికి సముచిత స్థానం కల్పించేందుకు నా వంతు కృషి చేస్తా

వేములవాడ, ప్రభాతవార్త.



తమదంతా బిఆర్ఎస్ కుటుంబమేనని, తమలో ఎలాంటి గ్రూపులు లేవని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నర్సింహ రావు స్పష్టం చేశారు. బుధవారం వేములవాడ పట్టణంలోని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో వారి నివాసంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో లక్ష్మీ నర్సింహ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము అందరం బిఆర్ఎస్ జెండా నీడలో పని చేస్తున్నామని, రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా, సిఎం కెసిఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయడమే ధ్యేయంగా కలిసికట్టుగా ముందుకు వెళ్తామని అన్నారు. మనోహర్ రెడ్డికి కొంత అన్యాయం జరిగినా మాట వాస్తవమేనని, రాబోయే రోజుల్లో ఆయనకు సముచిత స్థానం కల్పించేందుకు సిఎంకెసిఆర్, మంత్రి కెటిఆర్‌లతో మాట్లాడి సాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. మనోహర్ రెడ్డి అభిమానులు ఎవరూ అధైర్యపడవద్దని, అందరం కలిసికట్టుగా పని చేసి కారు గుర్తు గెలుపునకు కృషి చేద్దామని, అందరికీ న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఏది ఏమైనా మనోహర్ రెడ్డికి సముచిత స్థానం కల్పించడం నా బాధ్యత అంటూ భరోసా కల్పించారు. అనంతరం 6వ వార్డుకు చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరగా, లక్ష్మీనర్సింహ రావు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# టూరిస్ట్‌లు వస్తుంటారు... పోతుంటారు...

- నేను జనం బాధలు తెలిసిన వ్యక్తిని

వేములవాడ, ప్రభాతవార్త.



టూరిస్ట్‌లు వస్తుంటారు... పోతుంటారు... వేములవాడ నియోజక వర్గ ప్రజల బాధలు తెలిసిన వ్యక్తిగా తనను గెలిపించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలోని సుభాష్ నగర్, ఉప్పుగడ్డ వీధిలో బుధవారం గడపగడపకు కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీల కరపత్రాలు ఇంటింటికి పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాటడుతూ నేను ప్రజల మనిషినని, ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తినని అన్నారు. నేను లోకల్, నన్ను ఓడించడానికి బిఆర్ఎస్ నాయకులు డబ్బు సంచులతో వస్తున్నారని, నేను మిమ్మల్ని నమ్ముకున్నానని, వాళ్ల డబ్బులను నమ్ముకున్నారని పేర్కొన్నారున. నేను గెలిస్తే ప్రజలు గెలిచినట్లేనని, వాళ్లు గెలిస్తే డబ్బు గెలిచినట్లని, ఒక్కసారి ఆలోచన చేయాలని కోరారు. ఓట్లు ఉన్నాయని మన దగ్గరికి వచ్చే వాళ్లు గడిచిన 10 ఏళ్లుగా ఎప్పుడైనా కనపడ్డారా ఒక్కసారి ఆలోచన చేయాలని, కష్టం వచ్చిన కన్నీళ్లు వచ్చిన, పెళ్లయిన, పేరంటం అయిన, చావైనా మీ బంధువుల కంటే ముందుండి మీకు అండగా ఉన్నది తానని, మరి వాళ్లు కేవలం డబ్బులు ఇచ్చి ఓట్లు దండుకుందామని వస్తున్నారని తెలిపారు. అలాంటి బిఆర్ఎస్ నాయకులకు ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టాలని, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రావడంకోసం ఒక్క అవకాశం కల్పించాలని ప్రజలను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, నాయకులు చిలుక రమేష్, సంఘ స్వామి యాదవ్, కూరగాయల కొమురయ్య, తూం పద్మ, కనికరపు రాకేష్, నాగుల విష్ణు, వస్తాది కృష్ణ, నాగుల రాము, సగ్గు పద్మ, తోటలహరి, సూగురి లక్ష్మి, కూర దేవమ్మ, దూలం భూమేష్ గౌడ్, అక్కనపల్లి నరేష్, అరుణ్ తేజ చారి, రెక్సిన్ శ్రీను, తంగేళ్ల గణేష్, సాబీర్, లింగంపల్లి కిరణ్, దాడి మల్లేశం, ఖమ్మం గణేష్, షేక్‌ఫిరోజ్ తదితరులున్నారు.

# చల్మెడను మర్యాదపూర్వకంగా కలిసిన వేములవాడ పట్టణ ముస్లిం సోదరులు

వేములవాడ టౌన్, ప్రభాతవార్త.



వేములవాడ పట్టణానికి చెందిన ముస్లింలు బుధవారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహ రావును వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం సోదరులు మాట్లాడుతూ పట్టణంలో తమకు సంబంధించిన చాలా వరకు అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉన్నాయని, పలు సమస్యలు ఉన్నాయని వివరించారు. అనంతరం చల్మెడ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలిచిన ఆరు నెలల్లోపే సమస్యలతోపాటు పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని హామీ ఇవ్వగా, ముస్లిం సోదరులు హర్షం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో తాము చల్మెడ వెంటే ఉంటామని, ఆయనను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ముస్లిం సోదరులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముస్లిం కమిటీ అధ్యక్షులు మహమ్మద్ అక్రం, సెక్రటరీ మహమ్మద్ వలీ, మసీద్ అధ్యక్షులు మొహమ్మద్ సర్వర్‌పాషా, మహమ్మద్ బషీర్, అబ్దుల్ రజాక్, మహమ్మద్ కరీం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పీరు మొహమ్మద్, కో ఆప్షన్ మెంబర్ బాబున్, అంజద్ పాషా, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం పట్టివేత

వేములవాడ, ప్రభాతవార్త.




వేములవాడ రూరల్ మండలం మల్లారం గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతున్నాడన్న సమాచారం మేరకు తనిఖీ చేయగా, అక్రమ మద్యం లభించడంతో సీజ్ చేసి కేసు నమోదు చేశామని వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా మద్యం అమ్మినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేల ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతీ ఒక్కరూ ఎన్నికల నియమావళిని ఎవరు ఉల్లంగించకూడదని సూచించారు. మల్లారం గ్రామానికి చెందిన గడ్డం పర్శ రాములు, అతని ఇంట్లో సోదా చేయగా, 7వేల రూపాయల విలువ గల మద్యం దొరకగా, దానిని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# వేములవాడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్

- కాంగ్రెస్‌ను వీడి కారెక్కిన గన్నమనేని


వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ పట్టణంలో కాంగ్రెష్ పార్టీకి భారీ ఎదురు దెబ్బ తగిలింది. పట్టణానికి చెందిన మాజీ ఉప సర్పంచ్, మాజీ కౌన్సెలర్, కాంగ్రెస్ పార్టీ కీలక నేత గన్నమనేని రామారావు బుధవారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహ రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన ఆయనకు లక్ష్మీ నరసింహ రావు కండువా కప్పి ఆహ్వానించారు.



# రేండ్ల సనత్ ను మర్యాదపూర్వకంగా కలిసిన పుట్ట మధు

రామగిరి-ప్రభాతవార్త



మంథని బీజేపి ఎమ్మెల్యే అభ్యర్థిగా 2018లో పోటీచేసిన రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామానికి చెందిన రేండ్ల సనత్ ను జెడ్పీచైర్మన్ పుట్ట మధు దంపతులు హైదరాబాద్ లోని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా పోటీచేస్తున్న నాకు మీరు సపోర్ట్ చేయాలని కాబట్టి మీరు బీఆర్ఎస్ పార్టీలోకి రావాల్సిందగా బీజేపీ నాయకులు సనత్ ను కోరారు. తన కోసం పనిచేసిన కార్యకర్తలు,అభిమానులు వారి సలహాలు, సూచనల మేరకు నిర్ణయం తీసుకుంటామని సనత్ తెలిపారు.మెదటి సారిగా తన నివాసానికి విచ్చేసిన పుట్ట మధు దంపతులకు రేండ్ల సనత్ కుమార్ దంపతులు మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ హామీలతో కార్యకర్తల్లో కొత్త జోష్

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**

కాంగ్రెస్ ప్రకటించిన హామీలతో కార్యకర్తల్లో కొత్త జోష్ వచ్చిందని టిపిసిసి ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ తెలిపారు. బుధవారం పట్టణంలోని టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావు నివాసంలో టిపిసిసి ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కొత్త జోష్ నింపేందుకు అధిష్టానం నడుం బిగించిందన్నారు. మెనిఫెస్టో కమిటి చైర్మెన్ దుద్దిల్ల శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో పెళ్ళి కానుకగా లక్షరూ.లు, తులం బంగారం, తాళిబోట్లు, వెండి మట్టెలు కూడా అందజేయాలనే ప్రతిపాదన పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే పథకంగా అని తెలిపారు. అలాగే తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి సన్న బియ్యం వాటితో పాటు తొమ్మిది రకాల వస్తువులు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చినట్లు తెలిపారు. పేద ప్రజల కళ్ళల్లో ఆనందం చూడాలని ఇల్లు లేని పేదవారికి ఇంటి స్థలం, ఇల్లు కట్టుకునేందుకు రూ.5లక్షలు, తెలంగాణ ఉద్యమాకారులకు 250 చ.గజాల ఇంటి స్థలం ఇస్తామని అందజేయనున్నట్లు తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతినెల రూ.2500, మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, రైతు భరోసా ప్రతిఏటా రైతులకు, కౌలు రైతులకు ఎకరానికి రూ.15వేలు పెట్టుబడి సహాయం అందిస్తామని, వ్యవసాయ కూలీలకు రూ.12వేలు ఇస్తామన్నారు. ఈ పథకాలతో కాంగ్రెస్ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందన్నారు.



## ధర్మపురి వార్త

## హెచ్ఐవిపై టోల్ ప్లాజా వద్ద అవగాహన

**పాలకుర్తి, ప్రభాతవార్త.**



హెచ్ఐవి అవగాహన క్యాంప్‌లో భాగంగా పెద్దపల్లి డిఎంహెచ్ఓ డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి ఐసిటిసి సిబ్బంది ఆధ్వర్యంలో బసంతనగర్ టోల్ ప్లాజా వద్ద హెచ్ఐవిపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రక్త పరీక్షలు, షుగర్, బిసి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. టోల్ ప్లాజాలో పని చేస్తున్న సిబ్బంది, కెఎఫ్‌టి లాజిస్టిక్ సిబ్బంది, వాహనదారులు ఈ పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో కరీంనగర్ నోడల్ ఆఫీసర్ నర్సింహా రెడ్డి, డిపిఎం సురేందర్ రెడ్డి, టోల్ ప్లాజా మెనేజర్ యగ్నేశ్వర రావు, రామకృష్ణ, కన్నా బాబు, అసిస్టెట్ మెనేజర్లు నవీన్ కుమార్, రమేష్, స్వామి, అజ్మీర రాజు, పిఆర్‌ఓ రాము, పెద్దపల్లి జిల్లా ఐసిటిసి స్టాఫ్ కౌన్సెలర్ జి.శంకర్, ఎల్‌టి.శ్రీకాంత్, ఎల్‌టి పడాల అభిరాం, సాదిక్, ఆనంద్, రిచా, బసంతనగర్ పిహెచ్‌సి సిబ్బంది ప్రియాంక, రజిత, పద్మ, ఆశా వర్కర్లు తదితరులున్నారు.

## ఈనెల 13 వెంకట్‌రెడ్డి గార్డెన్స్‌లో ప్రధాని, ఎంపిలకు బిజెపి కృతజ్ఞత సభ

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**



కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పసుపు రైతుల చిరకాల వాంఛ నెరవేర్చిన ప్రధాని మోడీ, ఎంపి అర్వింద్ ధర్మపురిలకు కృతజ్ఞతలు తెలుపుతూ పట్టణంలోని వెంకట్‌రెడ్డి గార్డెన్స్‌లో ఈనెల 13న కృతజ్ఞత సభ నిర్వహించనున్నట్లు బిజెపి రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, జిల్లా అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణలు తెలిపారు. బుధవారం పట్టణంలో జరిగిన బిజెపి ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇట్టి కృతజ్ఞత సభకు జగిత్యాల జిల్లా రైతులు, బిజెపి కార్యకర్తలు అధిక సంఖ్యలోతరలిరావలిసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి సుఖేందర్‌గౌడ్, బిజెపి నాయకులు కొడిపల్లి గోపాల్, డా.యాదగిరి బాబు, సత్యనారాయణ, బొడ్ల రమేష్, సాంబారి ప్రభాకర్, జెఎన్.వెంకట్, సురభి నవీన్, బోగ శ్రావణి, జెఎన్.సునీత, ఆకుల లింగారెడ్డి, చిట్నేని రఘు, ఏలేటి నరేంధర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## కేసీఆర్ సర్కార్ ను గద్దె దించి ప్రభుత్వానికి చరమగీతం పాడాలి

**ఓదెల, ప్రభాత వార్త:**

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ సర్కార్ ను గద్దె దించి ప్రభుత్వానికి చరమగీతం పాడాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయ రమణరావు పేర్కొన్నారు. ఓదెల మండలం జీలకుంట గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు అగ్గి రాంచంద్రం, కొత్త రాంచందర్ రెడ్డి, భూర రాయమల్లు, రాగిడి రవీందర్ రెడ్డి, దామెర సరయ్య, దామెర అంకూస్, దామెర సమ్మయ్య, అసం సమ్మయ్య, దామెర స్వామి, ఎగ్గిడి భీరయ్య, చర్లపల్లి రాజు, భట్టు ప్రసాద్, దామెర రాజయ్య (సిపిఐ) అజీద్, బంగారి రాజు, బంగారి శ్రీనివాస్, ఎగ్గిడి వెంకటేష్, నీలా అశోక్, గోలాల విష్ణు, దండు సంతు, చర్లపల్లి రాజు, కిరణ్, బంగారి రాజు, దార విజేందర్, గొట్టె సాయి, బంగారి శ్రీనివాస్, మీసాల అఖిల్, తంద్ర శివలు కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అని బుధవారం పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయ రమణరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ గెలవు కోసం కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ యాత్రను కొనసాగించారు. తొమ్మిదెళ్ళ పాలనలో ఏ ఒక్కరికి ఇల్లు రాలేదని, కరెంటు బిల్లులు, సిలిండర్ ధరలు, నిత్యావసర సరుకులు ధరలు ఆకాశాన్ని అంటాయని అన్నారు. పంటకు గిట్టుబాటు ధర రాలేదని, ఈ బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని అదే విధంగా తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, ఎంపిటిసి రాగిడి రవీందర్ రెడ్డి, కట్కూరి సమ్మిరెడ్డి, కోమల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రౌతు మనోజ్, బ్రాహ్మాచారి, రవీందర్ రెడ్డి, ఆళ్ళ సుమన్ రెడ్డి, బొంగోని శ్రీనివాస్ గౌడ్, రెడ్డి రజనీకాంత్, పడాల రాజు, ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిషేధిత చట్టంపై మోడల్‌స్కూల్‌లో అవగాహన సదస్సు

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**



జాతీయ న్యాయ సేవా సమితి ఆదేశాల మేరకు మల్లాపూర్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లోని విద్యార్థిని విద్యార్థులకు నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటి ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిషేధిత చట్టంపై బుధవారం అవగాహన కల్పించారు. ఈమేరకు వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు లేనటువంటి భారతదేశాన్ని నిర్మిద్దామని, బాల్య వివాహాలు చేసుకున్నటువంటి వారు చట్ట ప్రకారం శిక్షార్హులవుతారాని, ఎవరూ కూడా బాల్య వివాహాలను ప్రోత్సాహించవద్దని, ఎవరూ బాల్య వివాహాలు చేసుకోరాదని బాల్యవివాహల నిషేధిత చట్టం స్పష్టంగా చెబుతున్న వాటిని ప్రతి ఒక్కరు పాటించాలని సూచించారు. అలాగే బాల్య వివాహాలు చేసుకోమని విద్యార్థులతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నల్ల రాజేంధర్, ఎర్ర రమేష్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అలీయోద్దిన్, ఆకుతోట నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కళాశాలలో మొక్కలు నాటిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**



పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో బుధవారం స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ డా.బూర్ల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో స్థానిక జాతీయ సేవా పథంక ప్రోగ్రాం అధికారి కె.వెంకయ్య ఆధ్వర్యంలో కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు బుధవారం మొక్కలు నాటారు. అనంతరం మొక్కల సంరక్షణ కోసం నాటిన మొక్కల చుట్టూ కట్టెలను అమర్చి వాటి చుట్టూ ప్లాస్టిక్ జాలీలను అమర్చారు. అనంతరం మొక్కలకు నీళ్ళు అందించి పరిశుభ్రంగా ఉంచారు. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నాటిన మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేంధర్, గట్టయ్య, అంజయ్య, గణేష్, బాబు, లక్ష్మినర్సయ్య, భూలక్ష్మి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చందన, సాయిబాబా, సిద్దు, మధురవాణి, రవీనా తదితరులు పాల్గొన్నారు.

## జాతి జాగృతి కోసమే అంబేద్కర్ భవన నిర్మాణం

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



జాతి జాగృతి కోసమే అంబేద్కర్ భవన నిర్మాణం జరుగుతుందని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్ అన్నారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గోదావరిఖని పట్టణంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణం విషయంలో ట్రస్ట్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులపై కొంత మంది మాల సంఘం నాయకులు అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఖండించారు. మరోసారి అతస్యపు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు మంతెన లింగయ , ఇరుగురాల కృష్ణయ్య, గద్దల శశిభూషణ్, పోగుల రంగయ్య, బూడిద మహేందర్, యాసర్ల చిరంజీవి, దుబాసి బొందయ్య, బొట్ల స్వామి, కొంకటి వెంకటేష్, కనుకుంట్ల సమ్మయ్య, న్యాతరి ఆదిత్య, ఉప్పులేటి హనుమంతు, చిత్తారి సదానందం తదితరులున్నారు.

## పత్తి క్వింటాకు పది వేలు, వరికి 35 వందలు మద్దతు ధర చెల్లించాలి

**ఆలేరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త:**

రైతులు ఆరుకాలం పండించిన పంటను, వేలకు వేలు ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్ద మిత్తీలకు అప్పులు చేసి, పెట్టుబడులు పెట్టిన రైతులు పత్తి పంటకు క్వింటాలకు పదివేలు, వరి క్వింటాలు 35 వందలు మద్దతు ధర చెల్లించాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్. జనార్దన్, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిరబోయిన రాజయ్యలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బుధవారం రోజున తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి బేజాగడి కుమార్, పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. సీత, జిల్లా పీఓడబ్ల్యూ నాయకురాలు తమ్మడి మాదవి, పద్మ శశిరేఖ, తమ్మడి ఉమా, ప్రజా సంఘాల నాయకులు పిన్నపు రెడ్డి రాఘవరెడ్డి, పద్మ సుదర్శన్, బర్మబాబు, తమ్మడి అంజయ్య, ఇక్కిరి కుమార్, గుండు బిక్షపతి, సాదుల శ్రీకాంత్, కర్రెస్వామి, శిఖిలం వెంకటేష్, ఊరడి రామచంద్రు, కటికమోజు రాములు, కొమ్మిడి గోపాల్‌రెడ్డి, తమ్మడి రమేష్, ఆర్ . ఉదయ్, తమ్మడి మీనయ్య తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు పేరుతో దళితులను మోసం చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం

## ఎస్సీల అభివృద్ధికి కృషిచేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే

మంథని - ప్రభాతవార్త

దళితబంధు పేరుతో రా ష్ట్రంలోని దళితులను బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని విధాలుగా మోసం చేసిందని ఎస్సీలను అన్నివిదాలుగా అబివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని పెద్దపల్లి జిల్లా ఎస్సీసెల్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు న్యాతరి శ్యాంసుందర్, డివిజన్ అద్యక్షుడు మంథని సత్యం పేర్కొన్నారు. బుధవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కెసిఆర్ ప్రభుత్వం దళితులను అన్నివిధాలుగా మోసం చేసిందని దళితున్ని ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పి చేయలేదని అదేవిధంగా 3ఎకరాల భూమి ఇస్తామని చెప్పి మోసం చేశాడిని వారు అన్నారు. డబుల్‌బెడ్‌రూంలు ఇస్తామని చెప్పి ఇవ్వలేదన్నారు. దళితులందరికి దళిత బంధు ఇస్తామని చెపి ్ప మొండిచెయ్యి చూపాడన్నారు. కేవలం హుజూరాబాద్ నియోజకవర్గంలో మాత్రమే దళిత బంధు ఇచ్చాడని రాష్ట్రంలోని ఏనియోజకవర్గంలో అందరికి దళితబంధు ఇవ్వలేదన్నారు. ఎన్నికల సమయంలో దళితబంధు ఆశచూపి ఓట్ల కోసం దళితులను మోసం బిఆర్ఎస్ పార్టీ మోసం చేస్తుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలపైన పోరాటం చేస్తే అక్రమ కేసులు పెడుతున్నారని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మంథని నియోజకవర్గం నుండి కాం గ్రెస్ పార్టీ అభ్యర్థి



శ్రీధర్‌బాబు గెలుపు కోసం దళితులు ముందుండి నిలబడుతారని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 6గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామన్నారు. అదేవిదంగా ఎసీ ్సలకు 15శాతం ఉన్న రిజర్వేషన్‌ను 18శాతం పెంచుతామన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామిలను కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుందన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మంథని నియోజకవర్గం నుండి కాం గ్రెస్ పార్టీ ఘనవిజయం సాదిస్తుందన్నారు. ఈ సమావేశంలో నాయకులు మంథని రాకేష్, కుక్క రవిందర్, మంథని సమ్మయ్య, నాగెపల్లి జాన్, కొటారి బాపు, మంథని లింగయ్య, అడ్డూరి సమ్మయ్య, కొయ్య ల సతీష్, ఎరుకల మోహన్, ఆర్ల నారాయణ, అక్కపాక సదానందం, ఇనుముల ప్రదీప్, శ్రీశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త

## టిఎమ్మార్పీఎస్ నియోజకవర్గం ఇంఛార్జీగా కన్నూరి బాపు

మంథని రూరల్ - ప్రభాతవార్త




తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాటసమితి మంథని నియోజకవర్గం ఇంఛార్జీగా కన్నూరి బాపును నియమిస్తు జిల్లా అద్యక్షుడు పెరక నవీన్ ఉత్తర్వులు జారీ చేశారు. మంథనిలో జరిగిన సమావేశంలో కన్నూరి బాపుకు ఉత్తర్వులు అందించారు. ఈ సమావేశంలో జాతీయ ప్రధానకార్యదర్శి కోంౡ్ర శంకర్‌మాదిగ, మంథని మండల అద్యక్షుడు కొయ్య మొండి నాయకులు అక్కపాక సది, అడ్డూరి సమ్మయ్య, శంకర్, వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్గాం మండల బిఆర్ఎస్‌కు షాక్

– గోదావరిఖని, ప్రభాతవార్త.

అంతర్గాం మండల బిఆర్ఎస్‌కు షాక్ తగిలింది. అంతర్గాం మండల బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. గత ఐదు రోజులుగా రామగుండం కార్పొరేషన్‌లో నిర్వహిస్తున్న ప్రజాదీవెన యాత్రలో ఉన్న కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను కలిసి కాంగ్రెస్‌లో చేరారు. చేరిన వారిలో అంతర్గాం మండల బిఆర్ఎస్ నాయకులు, విలేజ్ అంతర్గాం మాజీ సర్పంచ్ యాదవ సంఘం జిల్లా నాయకులు తమనవేని కొమురయ్య యాదవ్, బ్రాహ్మణపల్లి మాజీ ఎంపిటిసి చల్లా రవీందర్ రెడ్డిలు ఉన్నారు. వీరికి కాంగ్రెస్‌జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ మాట్లాడుతూ 30 సంవత్స రాలుగా ప్రశ్నించే గొంతుకగా, మీ బిడ్డగా మీ ఇంటి పెద్ద కొడుకుగా నన్ను ఆశీర్వదించి, ఈ నియోజక వర్గ శాసన సభ్యులుగా గెలిపించుకోవాల్సి న బాధ్యత అంర్గాం మండలంలోని త్రపి గ్రామానికి సంబంధించిన ప్రతి బిడ్డదని అన్నారు. ఎందుకంటే మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించాల్సి న అవసరం, మద్ధతు తెలియజేయాల్సి న అవసరం ఉందని అన్నారు. అదేవిధంగా స్వచ్ఛందంగా మీరు పార్టీలోకి రావడం నాకు



మరింత ఉత్సా హంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి ఉరిమెట్ల రాజలింగం, కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్, సోమన్‌పల్లి మాజీ సర్పంచ్ గుంట బాపు యాదవ్, 29వ డివిజన్ కార్పొరేటర్, ఫ్లోర్ లీడర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహాంకాళి స్వామి, 44వ డివిజన్ కార్పొరేటర్ ముస్తాఫా, కాంగ్రెస్ పార్టీ సోషల్‌మీడియా రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జి దూళికట్ట సతీష్, అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఇంటి వెనకాలే విడిది చేసిన మక్కాన్‌సింగ్

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం శాసన సభ్యులు, అధికార పార్టీ అభ్యర్థి, పెద్దపల్లి జిల్లా



బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ ఇంటి వెనకాలే కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ పడుతున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ మంగళవారం రాత్రి విడిది చేశారు. రాత్రి పొద్దు పోయాక కూడా రామగుండం ఎమ్మెల్యే డివిజన్ అంతకు ముందు ఆయన భార్య, అంతకు ముందు కోరుకంటి చందర్ కార్పొరేటర్‌గా ఎన్నికై అక్కడి ప్రజలతో సత్స ంబంధాలు కలటిగి ఉన్న ఎమ్మెల్యే సొంత డివిజన్‌లో కూడా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం ఇక్కడ చర్చనీయాంశంగా మారింది. బుధవారం ఉదయం ఎమ్మెల్యే డివిజన్ నుంచి ప్రారంభం అయిన రాజ్‌ఠాకూర్ ప్రజాదీవెన యాత్ర ఇతర ప్రాంతాలకు కొనసాగింది. కాంగ్రెస్ పార్టీ యాత్రలో ప్రజలు పాల్గొంటున్నారు. ప్రజలను ఉద్దేశించి మక్కాన్‌సింగ్ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల పథకాలను వివరిస్తున్నారు. ప్రజలను ఆకర్షిణీయమైన ప్రసంగాలు చేస్తున్నట్లు కనపిస్తుంది.

బైండోవర్ల పేరుతో కాంగ్రెస్ నాయకులను భయభ్రాంతులకు గురికాగా చేస్తున్నారు...కాగా రామగుండం నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై అక్రమంగా కేసులు పెట్టి బైండోవర్‌పేరుతో పోలీసులతో బిఆర్ఎస్ నాయకులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని మక్కాన్‌సింగ్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలలో పెరుగుతున్న ఆరణ చూసి బిఆర్ఎస్ పార్టీ నాయకులు తట్టుకోలేకపోతున్నారని, ఆయన బిఆర్ఎస్ పార్టీ నాయకులపై విరుచుకుపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల హడావుడి పెద్దపల్లి జిల్లా రామగుండంలో కూడా కొనసాగుతుంది. అందులో భాగంగా రామగుండం నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ప్రజా దీవెన యాత్రతో ప్రజల్లోకి వెళ్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. 6వ రోజుకు చేరుకున్న పాదయాత్రలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తూ వారితో మమేకం అవుతూ యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ పాదయాత్రలో ప్రజలు వారి సమస్యల పరిష్కారం కావడం లేదనే విషయాన్ని తమ దృష్టికి తీసుకు వస్తున్నారని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పాలన రామగుండంలో సాగుతుందని అన్నారు. చట్టంలో ఎక్కడా లేని కొత్త కొత్త విధులు, విధానాలు ఇక్కడ పుట్టుకొస్తున్నాయని అన్నారు. రామగుండంలో జరుగుతున్న అక్రమ బైండోవర్‌లను అడ్డుకోవాలని జిల్లా కలెక్టర్ ఎలక్షన్ కమీషన్‌కు రాజ్‌ఠాకూర్ విజ్ఞప్తి చేశారు., ,తదితరులున్నారు.

## బహిరంగ సభ ఏర్పాట్ల పరిశీలన

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలో నేడు బహిరంగ సభ జరుగనుంది. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలను ప్రజలకు తెలియజేయడానికి ఈ సభను ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు ఈ బహిరంగ సభకు ఎఐసిసి సెక్రటరీ, మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు హాజరు కానున్నారు. కాగా బుధవారం బహిరంగ సభకు సంబంధించిన స్థలాన్ని ముత్తారం మాజీ జడ్పిటిసి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, ముత్తారం మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ పరిశీలించారు. ముందుగా ముత్తారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంను ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం మచ్చుపేట గ్రామంలో జరిగే బహిరంగ సభలో ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పాల్గొని మాట్లాడుతారని తెలిపారు. కార్యక్రమంలో ముత్తారం సర్పంచ్ తూటి రజిత రఫీ, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు



బియ్యాని శివ కుమార్, ఓబిసి సెల్ మండల అధ్యక్షులు అల్లం కుమార స్వామి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గాదం శ్రీనివాస్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు వాజీద్ పాషా, మచ్చుపేట గ్రామ సర్పంచ్ గోవిందుల పద్మ ఆనంద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దుండే రాజేందర్, చిలివేరు లక్ష్మణ్, బక్కతట్ల కుమార్ తదితరులున్నారు.

## చందుర్తి మండలంలో వాహనాల తనిఖీ

చందుర్తి, ప్రభాతవార్త.



సాధారణ ఎన్నికలను పురస్కరించుకొని చందుర్తి మండలంలో మూడపల్లి గ్రామ శివారులో చందుర్తి ఎస్ఐ సిరిసిల్ల అశోక్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి వాహనాల తనికీ చేపట్టారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో పోలీసులు వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ అశోక్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో భారీగా నగదు తీసుకు పోరాదని అన్నారు. నగదు, డబ్బులకు తప్పకుండా రశీదు కలిగి ఉండాలని అన్నారు. అలాగే మద్యాన్ని కూడా తరలించడం నిషేధమని అన్నారు. వాహనాల కాగితాలు, డ్రైవింగ్ లైసెన్స్ లు లేని వారికి జరిమానాలు విధించారు.

## బెల్ట్ షాపులలో పోలీసుల దాడులు

చందుర్తి, ప్రభాతవార్త.

సాధారణ ఎన్నికల నేపథ్యంలో బెల్ట్ షాపులపై పోలీసులు దాడులు నిర్వహిస్తున్నారు. చందుర్తి మండలంలో సనుగుల, లింగంపేట గ్రామాల్లో ఎస్ఐ సిరిసిల్ల అశోక్ ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించి, 20వేల రూపాయల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ అశోక్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికలను పురస్కరించుకొని ఎలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తుగా గ్రామాల్లో బెల్ట్ షాపులను పూర్తి స్థాయిలో నిషేధించడం జరుగుతుందని అన్నారు. ఎవరైనా గ్రామాల్లో మద్యం విక్రయాలను చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా బెల్ట్ షాపు నిర్వహకులను బైండోవర్ చేశారు. అలాగే నేర చరిత్ర కలిగిన వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

# కరెంట్ కష్టాలు.. ఎండుతున్న పంటలు

**- అప్రకటిత కరెంట్ సరఫరాతో ఇక్కట్లు - పది రోజులుగా సక్రమంగా అందని కరెంట్**
**- రోజు 2-3 గంటలే పొలాలకు కరెంట్ - మరమ్మతుల పేరిట కరెంట్ కోతలు**
**- పట్టించుకోని ఉన్నతాధికారులు - ఆందోళన చెందుతున్న మరిమడ్ల రైతులు**

**కోనరావుపేట,ప్రభాతవార్త:** వ్యవసాయ రంగానికి తెలంగాణ ప్రభుత్వం నిరంతరాయంగా కరెంట్ సరఫరా చేస్తామని చెప్పి, క్షేత్ర స్థాయిలో సరఫరా చేయకపోవడంతో రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొంటుంది. 24 గంటల కరెంట్ ఉచితంగా వ్యవసాయానికి సరఫరా చేస్తామని చెప్పి, కేవలం 2-3 గంటల పాటు మాత్రమే కరెంట్ ఇవ్వడంతో వరి పంట పొలాలు ఎండిపోయే పరిస్థితికి దాపురించింది. గత పది రోజులుగా వ్యవసాయానికి సక్రమంగా కరెంట్ సరఫరా చేయకపోవడంతో వరి పంట పొలాలు నెర్రలు బాసి ఎండిపోతున్నాయి. కోనరావుపేట మండలం మరిమడ్లలో గత పది రోజులుగా కరెంట్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో వరి పంట పొలాలు ఎండిపోతున్నాయి. నిమ్మపల్లిలో విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతులు ఉన్నాయని చెప్పి, గత పది రోజులుగా అప్రకటిత కరెంట్ సరఫరా చేయడంతో పంట పొలాలకు సాగు నీరందక ఇబ్బంది పడుతున్నామని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇచ్చే 2-3 గంటలో కూడా గంటన్నర కరెంట్‌ను నిలిపివేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత రబీ సీజన్‌లో ఆకాల వర్షాలకు పంట పొలాలన్ని పూర్తిగా ధ్వంసమైతే, సీఎం కేసీఆర్ ప్రతి రైతుకు రూ.10 వేలు ఖాతాలో జమా చేస్తామని హామీ ఇచ్చి, ఇప్పటి వరకు పరిహారం డబ్బులు ఇవ్వలేదని రైతులు వాపోయారు. అప్పుడు ఆకాల వర్షానికి పంటలన్నీ ధ్వంసమైతే,ఇప్పుడు కరెంట్ కోతలతో పంటలన్నీ ఎండిపోతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. అయితే కాల్వలో ఉండే నీటికి అడ్డుకట్టు వేసి, వాటి ద్వారా పొలాలకు సరఫరా చేస్తున్నప్పటికి, అవికాస్త పొలాలకు సరిపోవడం లేదు. ఈ ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో వానలు ఆశాజనకంగా కురిసినప్పటికి, కొద్ది రోజులుగా ఆవికాస్త ముఖం చాటేడంతో, వరి పంటలు సాగు చేసిన రైతులు బోరు బావుల వంక చూస్తున్నారు. కానీ బావుల్లో నీరు పుష్కలంగా ఉన్నప్పటికి, కరెంట్ కోతలతో సాగు నీటిని, పొలాలకు రైతులు అందించలేకపోతున్నారు. కరెంట్ కోతలన్నీ రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఉన్నపటికి ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, నిరంతరాయంగా 24 గంటల కరెంట్ సరఫరా చేసి, వరి పంట పొలాలను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.







**కరెంట్ రాక వరి పంట ఎండిపోతుంది..**
**- భూక్య లావణ్య, అహ్మద్‌హుస్సేన్ పల్లె, మహిళ రైతు**



నాకున్న మూడెరకరాల భూమిలో వరి పంట వేసినా.. మొన్న ఎండకాలంలో వరి పంట వేస్తే ఆకాల వానవచ్చి, పూర్తిగా పంటను తీసుకపోయింది. దానికి కేసీఆర్ రూ.10 వేలు ఇస్తామని, ఇప్పటికి ఇయ్యాలే. ఇప్పుడు పది రోజులుగా కరెంట్ సక్కగా రాకపోవడంతో పంట ఎండిపోతుంది. ఎన్నిసార్లు కరెంట్ సార్లకు చెప్పిన ఇగో ఇస్తామని చెప్పుతున్నా ఇస్తాలేరు. ఇచ్చే రెండు,మూడు గంటలు కూడా సక్కగా ఇస్తలేరు.మంచిగా కరెంట్ ఇచ్చేలా కలెక్టర్ చూడాలే.

**రెండు,మూడు గంటల కరెంట్ కూడా సక్కగా ఇస్తలేరు**
**- లక్కె హన్మండ్లు, మరిమడ్ల రైతు**



రోజు 24 గంటలు కరెంట్ ఇస్తామని చెప్పిండ్రూ, కాని రెండు, మూడు గంటలు కూడా సక్కంగా ఇస్తాలేరు. నాకు నాలుగెకరాలు భూమి ఉంటే, అందులో వరి పంట వేసినా.మొన్న ఆకాల వానలతో వరి పంట మొత్తం నషనం అయింది. దానికి రూ.10 వేలు కేసీఆర్ ఇస్తానని, ఇంకా ఇయ్యలేదు. ఇప్పుడు పది రోజులు కరెంట్ సక్కగా వస్తలేదు. కళ్ల ముందుట పంట ఎండిపోతుంది. సార్లు సరిగా పని చేసి, కరెంట్ అచ్చేటట్టు చూడాలె.

**కరెంట్ రాక పంటలన్నీ ఎండిపోతున్నయి**
**- కుమ్మరి దిలీప్, మరిమడ్ల రైతు**



పది రోజులుగా కరెంట్ సక్కగా రాకపోవడంతో పంటలన్నీ ఎండిపోతున్నయి. కరెంట్ సబ్‌స్టేషన్‌లో రిపేర్ ఉన్నదనీ, ఇచ్చే కరెంట్ కూడా సరిగా ఇస్తలేరు. రిపేర్లతో మా పొలాన్నీ ఎండిపోయేలా చేస్తున్నరు. ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకునే వారే లేరు. ఎండినంకా నీళ్లు వస్త ఏమి లాభం. మరి కొద్ది రోజులైతే పంట కోతకు వస్తది. అయినా కరెంటోళ్లు పట్టించుకోవడం లేదు. కలెక్టర్ స్పందించి, సక్రమంగా కరెంట్ వచ్చేలా చూడాలి.

# అక్రమాలపై ఫిర్యాదులకు సీ విజిల్ యాప్

**- సాంకేతికత దన్నుగా కోడ్ ఉల్లంఘనలపై నిఘా**
**- ఫిర్యాదు చేసిన వంద నిమిషాల్లోనే పరిష్కారం**
**- ఫిర్యాదు చేసిన వారి పేర్లను, సెల్‌నంబర్లను గోప్యంగా ఉంచనున్న ఈసి**

**సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 11, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తోంది. ఎన్నికల సమయంలో జరిగే అక్రమాలను పౌరులు ఎప్పటికప్పుడు సీ విజిల్ యాప్ ద్వారా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయవచ్చు. ఎవరైనా ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించినా కూడ ఆ సంఘటనలను ఈ యాప్ ద్వారా తెలియజేయవచ్చు. ఆయా పార్టీల అభ్యర్థులు పంచే డబ్బులు, మద్యం, బహుమతులు లాంటి వివరాలను నేరుగా సీ విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. అలాగే లౌడ్ స్పీకర్లు వాడినా, మతాలు, కులాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినా, అనుమతి లేకుండ ఎన్నికల ర్యాలీలు నిర్వహించినా ఈ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. ఈ యాప్‌ను గూగుల్, యాపిల్ ప్లేస్టోర్‌ల నుంచి డౌన్‌లోడ్ చేసుకుని తమ చుట్టు పక్కల జరుగుతున్న అక్రమాలను పొందుపర్చవచ్చు. ఈ యాప్‌ను ఇప్పటికే పది లక్షల మంది పౌరులు డౌన్‌లోడ్ చేసుకున్నారు. ఈ యాప్ ద్వారా అందిన ఫిర్యాదులపై పది నిమిషాల వ్యవధిలో సంబంబందిత అధికారులు అక్కడికి వచ్చి తగిన చర్యలు తీసుకుంటారు. ఈ చర్యల ద్వారా ప్రజల్లో, వ్యవస్థలో జవాబుదారి తనం పెరుగుతుందని ఎన్నికల కమిషన్ బావిస్తుంది. స్మార్ట్ ఫోన్‌లో గుగూల్ ప్లేస్టోర్ నుంచి సీ విజిల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని అందులో వివరాలను నమోదు చేసుకోవాలి. ఎక్కడైతే ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరిగిందో దానికి సంబందించిన పోటో లేదా వీడియో తీసి దాన్ని యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. బహిరంగ ప్రదేశాల్లో నాయకులతో కూడిన ప్లెక్సీలు, ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే కార్యక్రమాలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రజాప్రతినిదులు పోటోలు ఇలాంటి కోడ్ ఉల్లంఘనలకు పాల్పడితే వాటిని యాప్‌లో ఒక్క క్లిక్‌తో అప్‌లోడ్ చేయవచ్చు. సీ విజిల్ యాప్‌లో అప్‌లోడ్ చేసిన ఫిర్యాదులకు ఎన్నికల సంఘం వెంటనే పరిశీలిస్తోంది. వంద నిమిషాల్లో చర్యలకు పూనుకుంటుంది. యాప్ ద్వారా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసిన వారి పేర్లను, సెల్ నంబర్లను ఈసీ గోప్యంగా ఉంచుతుంది.




**- వేగంగాచర్యలు తీసుకుంటాం..**
**- జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి**



ఎన్నికల నియమావళి ఉల్లంఘనలపై సీ విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేసే విదానంపై ప్రజలకు, అధికార యంత్రాంగం అవగాహన కల్పిస్తుంది. ఈ యాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదుపై వెంటనే చర్యలు తీసుకుంటాం. ఎన్నికల అక్రమాలపై సీ విజిల్ యాప్‌తో పాటు 1950 టోల్ ప్రీ నంబర్‌కు కాల్ చేసి కూడ ఫిర్యాదు చేయవచ్చు.

## మంత్రి కేటీఆర్‌కు వెంకటేశ్వర స్వామి చిత్రపటం, లడ్డు ప్రసాదం అందజేసిన బిఆర్‌ఎస్ జిల్లా నాయకుడు



**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలవాలని వెంకటేశ్వర స్వామి చిత్ర పటాన్ని, లడ్డు ప్రసాదాన్ని మంత్రి కెటిఆర్‌కు జిల్లా బిఆర్‌ఎస్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మోతే మహేష్ యాదవ్ కలిసి అందజేశారు. హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో బుధవారం మంత్రి కెటిఆర్‌ను ఆయన కలిసి స్వామివారి లడ్డు, ప్రసాదం, స్వామి వారి చిత్ర పటానికి అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా బిఆర్‌ఎస్ పార్టీ గెలుపునకు కృషి చేస్తామని ఆయన అన్నారు. మంత్రి కెటిఆర్‌ను కలిసిన వారిలో చీమల ప్రశాంత్ యాదవ్, ఎల్లం యాదవ్, తిరుపతి యాదవ్ తదితరులున్నారు.

## రాజన్న సేవలో టిఎస్ ఎన్‌పిడిసిఎల్ ఎండి గోపాల్ రావు




**వేములవాడ, ప్రభాతవార్త:** దక్షిణ కాశీగా పేరు గాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని బుధవారం తెలంగాణ ఎన్‌పిడిసిఎల్ ఎండి గోపాల్ రావు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. స్వామివారికి మొక్కులు చెల్లించుకొని గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కల్యాణ మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం ఇవ్వగా, అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సెస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మోడీ దయవల్ల మేమంతా క్షేమంగా ఉన్నాం

**- ఇజ్రాయిల్ బాధితులతో బండి సంజయ్ వీడియో కాన్ఫరెన్స్**
**- మోడీ ప్రభుత్వం అండగా ఉంది, ధైర్యంగా ఉండాలంటూ భరోసా**



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** మోడీ దయవల్ల ఇజ్రాయిల్‌లో మేం భద్రంగా ఉన్నామని, ఇండియా పేరు చెప్పగానే మోడీ మోడీ అంటున్నారని, మోడీ చలువవల్ల ఇజ్రాయిల్ ప్రభుత్వం మమ్ముల్ని బాగా చూసుకోంటుందని, హమాస్ ఉగ్రవాదులు బాంబు దాడులు చేసిన ఇబ్బంది లేకుండా ఉండేందుకు బంకర్లలో ఆవాసాలు ఏర్పాటు చేసి అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని, మోడీ వల్ల మేం తలెత్తుకుని తిరుగగలుగుతున్నామని, థ్యాంక్స్ టు మోడీ అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్‌కుమార్‌తో ఇజ్రాయిల్‌లో నివసిస్తున్న కరీంనగర్ వాసులు మనోభావాలను తెలిపారు. ఇజ్రాయిల్‌పై పాలస్తీనా హామ్స్ ఉగ్రవాదుల బాంబు దాడుల నేపథ్యంలో పొట్టకూటి కోసం ఆ దేశానికి వెళ్లిన కరీంనగర్ యువకుల పరిస్థితిని తెలుసుకునేందుకు బండి సంజయ్ వారికి ఫోన్ చేసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆరా తీశారు. ఇజ్రాయిల్‌లో పరిస్థితి ఎలా ఉందని, మీకు ఇబ్బందులేవైనా ఉన్నాయా అని, తెలుగు వాళ్లంతా ఐక్యంగా ఉండాలని, నిత్యం ఒకరికొకరు మాట్లాడుకోవాలని, మీరేం భయపడొద్దని, మీకు మోడీ అండగా ఉన్నారని, మోడీ ఇప్పటికే మా అందరికీ ఆదేశాలిచ్చారని, ఇజ్రాయిల్ నుండి ఎవరు ఫోన్ చేసినా కేంద్రానికి సమాచారం పంపండాని, వాళ్లను కాపాడుకుంటామని చెప్పారని, మీకు ఏ సమస్య వచ్చిన నాకు సమాచారం పంపండి అని, నేను అవసరమైతే కేంద్రంతో మాట్లాడతాను అంటూ బండి సంజయ్ భరోసా ఇచ్చారు. ఈ సందర్బంగా బాధితులంతా అన్నా ఇంత బిజీగా ఉన్నప్పటికీ మీరు మాకు ఫోన్ చేసి క్షేమ సమాచారాలు అడుగుతుంటే మాకు చాలా సంతోషమేస్తుందని పేర్కొన్నారు.